నవతెలంగాణ

వరంగల్-ములుగు

1

శనివారం ఆగస్టు 24, 2024 www.navatelangana.com

మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్

మహిళలు, చిన్నారుల భద్రతకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధికి చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు. ముందుగా జోన్లవారిగా పెండింగ్ కేసులు, కేసు ప్రస్తుత స్థితిగతులు, కేసుల్లోని నిందితుల అరెస్టుకు గల జాప్యం మొదలైన వాటిపై కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు సమీక్షలో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసులు, పోక్సో, గంజాయి, సైబర్, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్.సి.ఎస్టీ కేసులపై పోలీస్ కమిషనర్ సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకై ఉన్నతాధికారులు సైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తు కింది స్థాయి సిబ్బంది పనితీరు పర్యవేక్షించాలని, ప్రధానంగా మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, వారికి తప్పకుండా శిక్షలు పడేలా అధికారులు నైపుణ్యంతో దర్యాప్తు చేపట్టాలని సూచించారు. యువత తాత్కాలిక జల్సాల కోసం తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారని, తద్వారా నేరాలకు పాల్పడుతున్నారు. స్టేషన్ అధికారులు స్టేషన్ పరిధిలో యువతకు దిశా నిర్దేశం చేసేందుకు చొరవ చూపాలన్నారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయాలన్నారు. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ చేపట్టాలని, ముఖ్యంగా సిసి కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ట్రై సిటీ పరిధిలో ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతి వేగంగా నడపడం, మైనర్ డ్రైవింగ్ కట్టడి చేయాలని, ఇందుకు ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకోవాల్సి వుంటుందన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్, వెస్ట్‌జోన్ డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు, రవి, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

నవతెలంగాణ వరంగల్

జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా సంగెం మండలం తిమ్మాపూర్ ప్రభుత్వ సెకండరీ పాఠశాల విద్యార్థులు పేపర్‌తో రాకెట్ నమూనా తయారు చేయగా ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో గతేడాది ఆగస్టు 23న చంద్రయాన్ 3మిషన్‌లో భాగంగా చంద్రుని దక్షిణ ధ్రువం ఉపరితలం మీద విజయవంతంగా విక్రమ్ ల్యాండర్ లాండింగ్ చేసిన సందర్భంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పాల్గొన్నారు.



నల్లబెల్లి : మండలంలోని నందిగామ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అధ్యక్షతన వరంగల్ జిల్లా సైన్స్ ప్రాంతీయ కేంద్రం వారిచే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా వకృత్వ, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్ అభినవ్ కాంబ్లే, ఫీల్డ్ అసిస్టెంట్ రాము నాయక్, జిల్లా ప్రాంతీయ సైన్స్ కేంద్రము ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : నగరంలోని లేబర్ కాలనీకి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌లో శుక్రవారం భారతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పిల్లల సంఖ్యను పెంచాలి

నర్సంపేట సీడీపీవో మధురిమ

నవతెలంగాణ-చెన్నారావుపేట

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచాలని నర్సంపేట ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ అన్నారు. చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లోని అంగన్వాడీ టీచర్లతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను టీచర్లు, ఆయాలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు, తల్లులకు విధిగా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ హేమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధ, పారిజాతం, భాగ్య, నజీమా, హేమలత, పోషణ్ అభియాన్లు శ్రీలత, అనిత, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణంలోని 11వ డివిజన్‌కు చెందిన ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి రజిత దంపతుల ఏకైక కుమారుడు ఎడ్ల రాహుల్ రెడ్డి (21) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి , రాహుల్ రెడ్డి తల్లిదండ్రులను పరామర్శించి 50 కేజీల బియ్యం, 15లీటర్ల వంటనూనె అందించారు. బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాథోడ్ సురేందర్ నాయక్, ఎన్ఎస్‌యుఐ పిహెచ్‌సి వల్లాల సుధాకర్, లేత ఆకుల మధుకర్‌రెడ్డి, అమ్మిరెడ్డి, కో మలగిరి రాము, కోలా సంపత్, సిలువేరు శ్రీధర్ యాదవ్ మైస వీరేష్, కుక్కల రంజిత్ పాల్గొన్నారు.



మయూరి గ్రీన్ సిటీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామ శివారులో వెలిసిన మయూరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ మేనేజ్ మెంట్ ఆధ్వర్యంలో వెలసిన నూతన వెంచర్ కు శుక్రవారం ఫ్లాట్ ఓనర్స్ మయూరి గ్రీన్ సిటీ గా నామకరణం చేశారు. అనంతరం మయూరి గ్రీన్ సిటీ నూతన అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భారత రవీందర్ ఉపాధ్యక్షునిగా పోలం వెంకట్ రెడ్డి కార్యదర్శిగా ఊర వెంకటేశ్వర రావు సహాయ కార్యదర్శిగా దూడ రాజు కోశాధికారిగా ముడతనపల్లి శ్యామ్ ముఖ్య సలహాదారులుగా వెంకట్ దాసు రెడ్డి, సుమన్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా స్వామి రావు, కనకారావు, కుమారస్వామి, సంపత్, జగన్ మోహన్‌రెడ్డిని ఎన్నుకున్నారు.



అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

మండల కేంద్రంలోని ఓడవాడ ప్రాంతంలో అక్రమంగా నిల్వ చేసిన కలప శుక్రవారం వెలుగులోకి వచ్చింది. టేకు కలపను వేరే ప్రాంతానికి తరలించడానికి ఐదుఎడ్లబండ్లలో స్మగ్లర్లు సిద్ధం చేశారు. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్, సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లారు. అక్రమంగా రవాణా అవుతున్న టేకు కలప స్వాధీనం చేసుకొని ఐదు ఎడ్లబండ్లను రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ విషయంపై రేంజర్‌ను వివరణ కోరగా కలపను విలువ రూ.1.50లక్షలు ఉంటుందని తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని లింగాల గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని శుక్రవారం గ్రామ పెద్దలు, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు. మంత్రి సీతక్క సహకారంతో సబ్‌స్టేషన్ మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల కల నెరవేరడంతో లింగాల, బంధాల, బొల్లెపల్లి, కోడిశెల, బొడ్డుగూడెం, పోస్సాపూర్ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఎం వేణుగోపాల్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, బంధాల ఏఎల్ ఎం కె శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఎమ్మార్ఐ) సాంబయ్య, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగరావు, గ్రామ పెద్దలు ఊకే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సహకార సంఘాలతో రైతులకు మెరుగైన సేవలు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

సహకార సంఘాలతో రైతులకు సేవలను మరింతగా విస్తతం చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కమ్మపెల్లి, ఇటుకాలపల్లి గ్రామాల్లో నాబార్డు సహకారంతో డీసీసీ బ్యాంకు నిర్మించిన 300మెట్రిక్ టన్నుల గోదాములను ప్రారంభించారు. పటణంలోని పీఏసీఎస్ ఆవరణంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ భూమి పూజ నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షులు బొబ్బాల రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఏసీఎస్ నిర్మించిన గోదాముల ద్వారా రైతులకు సకాలంలో ఎరువుల బస్తాలు అందించడం, ధాన్యం నిలువ చేసుకునేందుకు ఎంతో మేలు చేకురుతుందన్నారు. ఈ అవకాశాలను రైతులకు అందేలా సంఘం పాలకవర్గం కషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం.నీరజ, ఆడిటర్ ఆఫీసర్ మనోహర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ తోట శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్లపల్లి రవిందర్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, పీఏసీఎస్ సంఘ ఉపాధ్యక్షులు మెర్గు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హార్టికల్చర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బల్దియా కార్యాలయం ఎదుట హార్టికల్చర్ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-వరంగల్

వరంగల్, హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న హార్టికల్చర్ కార్మికులకు కరీంనగర్ కార్పొరేషన్‌లో చెల్లిస్తున్నట్టుగా మన గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో కూడా రూ. 15500లు ఇవ్వాలని, కార్మికులకు ప్రతినెలా 5వ తేదీన సీల్సీ ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా నాయకులు సింగారపు బాబు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పలయ్య హాజరై మాట్లాడారు. వరంగల్, హనుమకొండ కార్పొరేషన్‌లో పని చేస్తున్న వివిధ విభాగాలకు సంబంధించిన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మూడు నెలల నుండి హరితహారం కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, ఇచ్చే కొద్దిపాటి జీవితాలు కూడా బ్యాంకు ద్వారా కాకుండా డ్వాక్రా గ్రూప్ ఆర్‌పిల ద్వారా ఇవ్వడం వల్ల, వారు రూ.550లు ప్రతినెలా ఒక్కొక్కరి నుండి కట్ చేసుకొని ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్వాక్రా గ్రూపు ఆర్‌పిలు జీతాలు వచ్చినా, చెక్కులు రాలేదని నాలుగైదు రోజులు ఆలస్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అతి తక్కువ వేతనాలు తీసుకొని హార్టికల్చర్ కార్మికులు అర్ధాకలితో జీవితాలు గడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను ప్రకాష్, సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్, హార్టికల్చర్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి రంజిత్, అధ్యక్షురాలు సునీత, లక్ష్మి, సులోచన, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-నర్సంపేట

మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఫీవర్ సర్వే మందుల రికార్డులను తనిఖీ చేశారు. మలేరియా డెంగ్యూ , విష జ్వరాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు రోజులుగా జ్వరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జ్వరాల టెస్ట్ కిట్లను అందించామని, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సందర్శించాల న్నారు. మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలతో సీరియస్ గా ఉంటే ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందితో పాటు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. బానోజీపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న వైద్యం గురించి రోగులకు కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. హెల్త్‌క్యాంప్‌లో రోగులకు అందిస్తున్న ఔషధాలను కలెక్టర్ పరిశీలించారు. నర్సంపేటలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు మెనూను తు.చ. తప్పకుండా పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ చంద్ర, రెసిడెన్షియల్ స్కూల్ ప్రత్యేక అధికారి ఇసాక్‌అలీ, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో రోడ్లపై ప్రమాదాలను నివారించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్‌తో కలిసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ శభరిష్ మాట్లాడుతూ వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ, ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, డిఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలు

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా

నవతెలంగాణ-ఏటూరునాగారం

ఆలీంకో సంస్థ హైదరాబాదు వారి సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకుగాను అర్హులను గుర్తించు శిబిరాన్ని ఏటూరునాగారంలోని గిరిజన భవన్‌లో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు విభిన్న ప్రతిభాపాటవాలు కలిగి ఉన్న నైపుణ్యవంతులని, వారికి సరైన చేయూతను అందిస్తే అద్భుతాలు సష్టించగలరని అన్నారు. సాటి వారి తోడ్పాటు, సరైన సహకారం అందిస్తే దివ్యాంగులు కూడా ఎవరిపైనా ఆధార పడకుండా వారి పనులు వారే చేసుకోగలుగుతారని అన్నారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా ఉపకరణాలు అందిస్తున్న అలింకో సంస్థ ప్రతినిధులను,ఈ శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్న మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవద్ధులు సంక్షేమ శాఖ-ములుగు జిల్లా సిబ్బందిని అభినందించారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత మాట్లాడుతూ ఏటూరునాగారం, మంగపేట, కన్నాయి గూడెం, వెంకటాపురం, వాజేడు ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు, పరికరాలను అందించుట కొరకు అర్హులైన దివ్యాంగుల గుర్తింపు శిబిరాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో వారి సౌకర్యార్థమై ఏటూరునాగారం కేంద్రంగా గిరిజన భవన్ లో ఈ అర్హులను గుర్తించు శిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం వైకల్యం పైబడిన వారిని, 80శాతం వైకల్యంపైబడిన వారిని ప్రత్యేకంగా గుర్తించి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలను నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏటూరునాగారం, వెంకటాపురం మండలాల ఎంపీడీవోలులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, ఎంపీ ఓ శరత్, డిఆర్డిఏ డిఆర్డిఏ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు సెంటర్‌లో ముత్యాల రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన బిసి హక్కుల సాధన సమితి సమావేశంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాటి పాములు వెంకట్రాములు మాట్లాడుతూ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుల విధానాల వలన బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో తీవ్రమైన అన్యాయానికి గురైనారన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. దేశ జనగణనలో బీసీ కులగణనజరపాలని, బీసీమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీల సమగ్ర అభివద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కుల గణన చేపట్టాలని, కులాల జనాభా లెక్కలు తేల్చి బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకోసం బీసీలు సమైక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ బీసీ పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి నాయకులు ఎండీ అమ్జద్‌పాషా, నర్సయ్య, నరేందర్, మహేందర్, సారయ్య రాజన్న, శరబందం, సిపిఐ నాయకులు ఇంజం కొమురయ్య పాల్గొన్నారు.



జబ్బార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

జబ్బార్ మరణం నాకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మంత్రి సీతక్క అన్నారు. ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన మంత్రి సీతక్క వ్యక్తిగత సహాయకుడుగా పని చేసి ఇటీవల మరణించిన కొట్టెం వెంకట నారాయణ (జబ్బార్) ప్రథమ వర్ధంతికి శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 10ఏండ్లుగా గెలిచినా, ఓడిన తనతోనే నిత్యం అందుబాటులో ఉండి పని చేసి అకాల మరణం చెందడం తనకు,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. జబ్బార్ కుటుంబానికి అండగా అందరం ఉంటామని సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చిందం చందు తండ్రి చిందం రవీందర్ ప్రథమ వర్ధంతికి మంత్రి సీతక్క హాజరై ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబాన్ని ప్రమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాల్లో నూతన విధానాన్ని అవలంభించాలి

ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

సమగ్ర గిరిజన అభివద్ధి సంస్థ ద్వారా అమలవుతున్న ట్రై కార్ రుణాలను గిరిజనులకు అందించడానికి నూతన విధానాన్ని ఎంచుకోవాలని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర ఆధ్వర్యంలో సెక్టరల్ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం అమలు పరుస్తున్న ఎమ్మెస్ ఎం ఈ ఎస్ ఎస్ గ్రివికాసం రూరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్కిల్ డెవలప్మెంట్ పథకాలను సంబంధిత అధికారులతో చర్చించారు. అర్హులైన లబ్ధారులందరికీ ట్రై కార్ రుణాలను వర్తింపచేయాలన్నారు .అయితే గతంలో మాదిరిగా కాకుండా ఈ రుణాలను గిరిజనుల ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడేలా నూతన విధానాన్ని అవలంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ జనరల్ మేనేజర్ శంకర్రావు రాష్ట్ర మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్ ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పోచం, జీసీడీఎం ప్రతాపరెడ్డి, ఏటీడీఓ దేశిరామ్ జేడీఎం కొండలరావు ఎస్ఓ రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



తాడ్వాయి : మేడారంలో ని వనదేవతలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ దర్శించుకొని, మొక్కులు చెల్లించారు. దేవాదాయ శాఖ అధికారులు ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవత లకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ రాష్ట్ర జనరల్ మేనేజర్ కుంజ శంకర్ రావు, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం, డివిజనల్ మేనేజర్ ప్రతాపరెడ్డి, సమ్మక్క పూజారి సిద్దబోయిన రమేష్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, పూజారి మునేందర్, ఆదివాసి గిరిజన మ్యూజియం క్యూరేటర్ కురుసం రవి, నాయకులు నునవత్ శ్రీను, కుంజ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై యువత మేలుకో డ్రగ్స్ వదులుకో భవితను మలుచుకో, డ్రగ్స్ మిమ్మల్ని పాతిపెట్టకముందే మీరే వాటిని పాతి పెట్టండి" అనే శీర్షికతో నిర్వహించారు. ఈ సందర్భంగా యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాల బారిన పడకుండా క్రీడల వైపుకు మళ్లించడం ద్వారా యువతలో శారీరక దారుఢ్యం మానసికోల్లాసం పెరుగుతుందన్నారు. తద్వారా యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలు ఉపయోగ పడతాయని వాజేడు, పేరూరు ఎఎస్సైలు అన్నారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో యువకులకు వాలీబాల్ పోటీలను నిర్వహించి ప్రోత్సాహకాలు, నగదు బహుమతులు, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు అవార్డులు అందించి యువత సన్మార్గం లో నడిచేందుకు పోలీసులు విశేషమైన కృషి చేస్తున్నారు.



సామాజిక భద్రత పథకాల నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-తాడ్వాయి

సామాన్యులకు సామాజిక భద్రత పథకాల నమోదు ప్రచార కార్యక్రమం శుక్రవారం నర్సాపూర్(పిఏ) రైతు వేదిక ప్రాంగణంలో ఎన్జీవో మండల కోఆర్డినేటర్ బండారి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఇన్సూరెన్స్, సిల్క్ డెవలప్మెంట్, అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలక గురించి వివరించారు. 20 రూపాయలు కడితే ప్రమాదం జరిగి రెండు లక్షల రూపాయలు వస్తాయని అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి సంవత్సరానికి ?436 రూపాయలు కడితే ప్రమాదం జరిగి మరణిస్తే 2లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహస్వామి, సెల్ఫ్ సీసీ సుజాత ఆర్పిఐ ప్రాజెక్ట్ మండల కోఆర్డినేటర్ భాస్కర్ అనూష గోవిందరావుపేట మండల కోఆర్డినేటర్ చందు మహిళా సంఘాల లీడర్ పులి భాగ్య, శ్రీదేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచం చూపు భారత్ వైపు

- కేయూ రిజిస్ట్రార్ పీ.మల్లారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రపంచం మొత్తం భారత దేశం వైపే చూస్తుందని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో 'నేషనల్ స్పేస్ డే' సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, భారతదేశం అంతరిక్షరంగంలో కుడా తన ప్రతిభపాటవాలు చూపెడుతుంది అన్నారు. చంద్రయాన్-3 విజయవంతమై ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆ అపురూప సందర్భాన్ని గుర్తు చేసుకోవటం అభినందనీయమన్నారు. విక్రంసారాబాయి, సతీష్ ధావన్, కస్తూరిరంగన్, ఏపీజే అబ్దుల్ కలాం సేవలను గుర్తు చేసారు. అంతరిక్షం లోనికి పంపిన ఆర్యభట్ట, భాస్కరా, రోహిణి, కల్పన రాకెట్‌లను గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య టి.శ్రీనివాస్, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ మంజుల, డాక్టర్ ఇస్తారి, డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, సహాయ రిజిస్ట్రార్ లు లింగంపల్లి రాము, ప్రణయ కుమార్, గిడియన్, పృథ్వీరాజు పాల్గొన్నారు.

ప్రతీ నాలుగవ శనివారం దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి

నవతెలంగాణ-సుబేదారి

ప్రతి నాలుగవ శనివారం జరిగే దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తారని నేటి ప్రత్యేక ప్రజా వాణి నిసద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవద్ధుల శాఖ సంక్షేమాధికారి బి.రాజమణి కోరారు. జిల్లా అధికారులు పోలీస్, విద్యాధికారి, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి, ఎంజిఎం సూపరింటెండెంట్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా ఎస్సి సంక్షేమాధికారి, జిల్లా ఎస్ టి సంక్షేమాధికారి, జిల్లా బీసీ సంక్షేమాధికారి, జిల్లా మైనారిటీ అధికారి ,సంబంధింత జిల్లా అధికారులు అందరూ ప్రత్యేక ప్రజావాణికి హాజరై దివ్యాంగుల సమస్యలపై దరఖాస్తు స్వీకరించి పరిష్కరిస్తారని రాజమణి తెలిపారు.

'ఏకాశిల'లో తొలి కిడ్నిమార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండలోని ఏకాశిల హాస్పటల్‌లో తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్, చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి లు తెలిపారు. శుక్రవారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయపర్తి గ్రామానికి చెందిన గాదె విజయ్‌కుమార్ ఏడేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గత మూడేళ్ల డయాలసిస్‌పై ఉన్నారన్నారు. ఏకశిల హాస్పిటల్‌లోనే నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, డాక్టర్ నవీన్‌కుమార్‌ల సూచన మేరకు తన మిత్రుడు డయాసిస్ టెక్నికల్ మేనేజర్ రమేష్ ప్రోద్భలంతో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేసుకోవాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. పేషెంట్‌కు కిడ్నీ దానం చేయడానికి ఆయన భార్య రమాదేవి నిర్ణయించుకున్న తరువాత భార్యా భర్త ల ఇద్దరికీ వైద్య బృందం సునిశితంగా పరీక్షించి శస్త్ర చికిత్సకు వెళ్ళవచ్చని నిర్ణయించుకున్నామన్నారు. అనంతరం యూరాలజిస్టులు డాక్టర్‌ఎస్. జయరాంరెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి,డాక్టర్ శివకుమార్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, డాక్టర్ నవీన్‌కుమార్, అనస్థీషియా డాక్టర్ బి రమేష్‌ల ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స విజయవంతం చేశామని తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం కిడ్నీ దాత, గ్రహీతలు ఆరోగ్యంగా ఉన్నారని నెఫ్రాలజిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, డాక్టర్లు, వైద్య బందం, హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకట్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐటిలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ సంస్థలోని విద్యార్థులు ఫ్యాకల్టీలతో కలిసి 2024 జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల పాఠశాలల నుంచి దాదాపు 150 మంది పిల్లలు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతీయ అంతరిక్ష దినోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడిన ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి స్ఫూర్తిదాయకమైన ప్రారంభ వ్యాఖ్య చేసారు. విద్యార్థులతో ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ రతీష్ కుమార్ మాట్లాడారు. విశిష్ట అతిథి, వక్త నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ వీఎం.చౌదరి ఆహార భద్రత కోసం స్పేస్ అప్లికేషన్‌ల పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. స్కైరూట్ ఏరోస్పేస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సివిఎస్. కిరణ్, చంద్రుని అన్వేషణ ప్రస్తుత పోకడలు అవకాశాలపై ప్రసంగాన్ని అందించారు. తర్వాత అతిథులతో ఇంటరాక్టివ్ సెషన్ పాఠశాల పిల్లల కోసం ల్యాబ్ సందర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శిరీష్, హెచ్.సోనావానే, ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు, ప్రొఫెసర్ డి.హరనాథ్, ప్రొఫెసర్ పి.సంపత్ కుమార్, ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

రెండు కార్లు ఢీ : ఒకరి మృతి

నవతెలంగాణ-శాయంపేట



పరకాల నుండి హనుమకొండకు వెళ్తున్న కారు, వరంగల్ నుండి భూపాలపల్లికి వెళ్తున్న మరోకారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరు మరణించగా, మరొకరికి కాలు ఫ్యాక్చర్ కాగా, మిగిలిన వారికే స్వల్ప గాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం కొత్తగట్టు సింగారం శివారులో చోటు చేసుకుంది. ఎస్సై సిహెచ్.ప్రమోద్ కుమార్ కథనం ప్రకారం వరంగల్ పట్టణం తిమ్మాపూర్‌నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతానికి చెందిన జన్ను ఎల్లయ్య, నాగమ్మ, నరేందర్, సబితారాణి వారి బంధువుల వివాహం కోసం కారులో పరకాలకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. భూపాలపల్లికి చెందిన సిలువేరి శివకుమార్, ఉదయ్ కుమార్, మమత, పద్మావతి అద్వికిరాయ్‌లు వరంగల్ నుంచి భూపాలపల్లికి కారులో వరంగల్ నుండి భూపాలపల్లికి వెళ్తున్నారు. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని కొత్తగట్టు సింగారంశివారులో ఎదురెదురుగా అతివేగంతో వచ్చిన రెండు కార్లు ఢీకొనడంతో జన్ను ఎల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.

మరో కారులో ప్రయాణిస్తున్న సిలువేరి పద్మావతి కాలు ఫ్యాక్చర్ కాగా మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రమోద్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

ఉనికిని చాటుకోవడానికి బీఆర్ఎస్ ధర్నాలు

నవతెలంగాణ-శాయంపేట



బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి రుణమాఫీ పై ధర్నా కార్యక్రమాలు చేస్తూ, రైతులపై కపట ప్రేమ చూపిస్తుందని, పదేళ్ల అధికారంలో ఉండి రైతులకు ఎంత రుణమాఫీ చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారం చేపట్టిన ఎనిమిది నెలల్లో 17 వేల కోట్ల రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు. సాంకేతిక సమస్యలతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, మండల స్థాయిలో రైతువేదికల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నాలుగో విడతలో మిగిలిన వారికి రుణమాఫీ అందుతుందన్నారు. 2014 నుండి 2023 వరకు గత ప్రభుత్వంలో ఎంత రుణమాఫీ జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలల్లో చేసిన రుణమాఫీపై శాయంపేట అంబేద్కర్ సెంటర్లో బహిరంగ చర్చకు సిద్ధమని బిఆర్ఎస్ నాయకులకు సవాలువిసిరారు. ఈ సమావేశంలో నాయకులు చల్లా చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిందంరవి, వైనాలకుమారస్వామి, డిటిరెడ్డి,రఫీ, బిక్షపతి, రవి, ప్రపంచరెడ్డి, శ్రీనివాస్,నాగేశ్వరరావు,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ బాలుర సంక్షేమ వసతిగృహాల్లో తహశీల్దార్ తనిఖీలు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలను తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలోని విద్యార్థుల హాజరుపట్టిక, విద్యార్థుల మెను రి కార్డులను, స్టాక్‌రిజిస్టర్‌లను పరిశీలించారు.హాస్టల్లోని వసతులు, పరిసరాలను పరిశీలించి సంబంధిత వార్డెన్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బీసీ బాలుర వసతిగృహంలో 43 మంది విద్యార్థులకుగాను 17 మంది మాత్రమే హాజరయ్యారు. ఎస్సీ బాలుర వసతిగృహంలో ఎలాంటి విద్యార్థుల నమోదు హాజరు శాతం లేనందున జిల్లా ఉన్నత అధికారులకు నివేదికలు సమర్పిస్తామని తెలియజేశారు. విద్యార్థుల మౌలిక వసతులుతదితర అంశాలపై దృష్టిసారించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తిని పవిత్రంగా భావించాలి

- ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు
- పిల్లల భవిష్యత్తుతో మత్తు వ్యాపారం చేస్తున్న కీచకులు
- పిల్లలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులదే
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ

నవతెలంగాణ-శాయంపేట



ఉపాధ్యాయ వృత్తినిమించింది ఈ దేశంలో ఏదీ లేదని, ప్రతీ ఉపాధ్యాయుడు తమ వృత్తిని పవిత్రంగా భావించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు బాలాగంగాధర రాజు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం మేడిపల్లి సురేందర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. ములుగు నియోజకవర్గం తిమ్మంపేటకు చెందిన దాట్ల బాలగంగాధరరాజు 34ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. తల్లిదండ్రులు పిల్లలను కనిపెంచడం, విద్యాబుద్దులు నేర్పించే బాధ్యత తీసుకుంటారని, తొలిబడి అమ్మఒడి అయితే, మలిఒడి బడి అవుతుందని అన్నారు. ఉపాధ్యాయులు నేర్పే విద్యాబుద్దులు పిల్లల మీద ప్రభావం చూపుతాయని, వారి ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. విద్యా బోధన జరిగితేనే ఈ సమాజంలో గొప్పగొప్ప మేధావులు తయారవుతారని అన్నారు. ప్రస్తుతం పాశ్చాత్య సంస్కృతితో సినిమాలు, సెల్‌ఫోన్‌లు, వీడియోలు చూస్తూ మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని, కొంతమంది పాఠశాలలు, కళాశాలలో వ్యాపార దృక్పథాన్ని తీసుకొని వచ్చి మత్తు పదార్థాలకు అలవాటు చేసి, పిల్లల భవిష్యత్తు మీద వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. మత్తు పదార్థాలకు దూరంగా పిల్లలను అప్రమత్తంగా కాపాడుకునే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు.

బాలగంగాధర్ రాజు ఉద్యోగ విరమణ తర్వాత మిగిలిన సమయాన్ని, అతని మేధస్సును తెలంగాణ రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి, ములుగు నియోజకవర్గానికి సేవలందించాలని కోరారు. అనంతరం బాలగంగాధర రాజు దంపతులను పూల మాలలు, శాలువా, మెమోంటోతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సత్కరించారు. విద్యార్థులు సీతక్కకు ఆమె పేరుతో చేసిన బాక్స్‌ను అందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మంగపేట మాజీ జెడ్పీటీసీ ఆకా రాధాకృష్ణ, పిఆర్టియు సంఘాల బాధ్యులు తిరునగరిశ్రీహరి,ఎడ్ల ఉపేందర్, రాజా యుగంధర్, యూటీఎఫ్ బాధ్యులు పెండెంరాజు, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శ్రీలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన రెవెన్యూ ఆర్ఓఆర్-2024 ముసాయిదా చట్టంపై చర్చ



నవతెలంగాణ-సుబేదారి

నూతన ఆర్ఓఆర్-2024 ముసాయిదా చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి చాలా అంశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయిలో నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్)-2024 ముసాయిదా చట్టంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చర్చా కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతోపాటు జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్‌లు, విశ్రాంత రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నూతన చట్టానికి సంబంధించి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించేందుకు చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలతో పాటు ఇంకా ఏవైనా చేర్చాల్సిన అంశాలు, ఇంకా ఏవైనా లోపాలున్నట్లయితే ఈ చర్చా కార్యక్రమంలో తెలియజేసే సలహాలు, సూచనలు దోహదపడతాయన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నూతన చట్టం రూపకల్పనకు సలహాలు, సూచనలు తీసుకుంటుందన్నారు. నూతన చట్టం ముసాయిదాపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత అంశాలను తెలియజేసేందుకు ఇదొక మంచి అవకాశం అని, నూతన చట్టానికి అభిప్రాయాలు తెలియజేయాలని అన్నారు.

ఈ కార్యక్ర మంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ 20సెక్షన్లలో వివిధ అంశాలను నూతన రెవెన్యూ చట్టంలో పొందుపర్చారని పేర్కొన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు సంబంధించి హక్కులకు ముసాయిదా రూపకల్పన చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు భూములకు సంబంధించిన హక్కుల సమస్యలు, మ్యుటేషన్, ధరణీ లో ఎదురవుతున్న ఇబ్బందులు, నూతన చట్టంలో తీసుకురావాల్సిన వివిధ అంశాలు, తదితర విషయాల గురించి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని మతోన్మాద ఊబిలోకి దించుతున్న కేంద్రం

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం
- ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలి
- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-నయీంనగర్



కేంద్ర ప్రభుత్వం మొత్తం విద్యారంగాన్ని మతోన్మాద ఊబిలోకి దించుతూ తిరోగమన దిశగా మారుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు బొట్ల చక్రపాణి విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను హనుమకొండ రాంనగర్ సుందరయ్యభవన్‌లో జిల్లా అధ్యక్షులు స్టాలిన్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగి ఉన్న ఎస్ఎఫ్ఐ జెండాను ఎగుర వేసి ప్రారంభించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు చక్రపాణి, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగం చిట్టచివరి ప్రాధాన్యంగా మారిందని, సంక్షేమమైన విద్యారంగాన్ని ప్రభుత్వాలు పూర్తి ప్రైవేట్ పరం చేస్తు న్నా యన్నారు. రేపు కూడా ఈ శిక్షణ తరగతులు కొనసా గుతాయన్నారు. అలాగే క్లాసులకు ప్రిన్సిపాల్ గా సూరం అనూష వ్యవహరించారు. ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య 'నేటి రాజకీయ పరిస్థితులపై అవగాహన, విద్యార్థులు రాజకీయాలు' అనే అంశంపై మొదటి క్లాసును బోధించారు. అలానే నూతన జాతీయ విద్యా విధానంతో విద్య అంత కూడా ప్రపంచ మార్కెట్లో సరుకైందని దాన్ని కొనుక్కునే స్థాయిలో ఈ దేశం ప్రజలు లేరని అన్నారు. అలాగే విద్యార్థులు యువత అంతా కూడా నేడు ప్రభుత్వాలు చేస్తున్న విచ్ఛిన్నకర రాజకీయాలను గమనించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అందరికీ ఉచిత విద్య వైద్యం ఉపాధి కలిగించే సోషలిస్టు స్థాపన రాజకీయాల వైపు అడుగులు వేయాలని చుక్కయ్య పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఇస్మాయిల్ ,సహాయ కార్యదర్శులు పరిమళ, జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ ,ఈశ్వర్, మడికొండ ప్రశాంత్, హేమంత్, బాధ్యులు గణేష్, సాయి, రాహుల్, రాకేష్, వికాస్, మంజుల, రాధిక, అంజలి, శ్వేత, వర్షిత్, జిల్లాలోని ఎనిమిది మండలాల నుండి యూనివర్సిటీ, హై స్కూల్ స్థాయి నుండి పీజీ స్థాయి వరకు చదువుతున్న 80 విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 31 వరకు బీఆర్ఓయూలో ప్రవేశాలకు దరఖాస్తులు

జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సుబేదారి



డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ (బీ.ఏ/బీకాం/బీఎస్సీ) కోర్సులు, పీజీ (ఎంఏ/ ఎంకాం/ ఎంఎస్సీ) కోర్సులు, బిఎల్ఐసి, ఎంఎల్ఐసీ, పీజీ డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు ఆగస్టు 31 చివరి తేదీని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం వరంగల్ ప్రాంతీయ అధ్యయన కేంద్రం పర్యవేక్షించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దూర ప్రాంత విద్యార్థులు ఉద్యోగస్తులు అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీని ఉపయోగించుకోవాలని తక్కువఫీజుతో డిగ్రీ పీజీ కోర్సులను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వరంగల్ ప్రాంతీయ సంచాలకులు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీ ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ వర్సిటీ తెలుగు విభాగం అధిపతి డాక్టర్ రజని మాట్లాడుతూ అంబేద్కర్ వర్సిటీలో నాణ్యమైన విద్య, స్టడీ మెటీరియల్ సకాలంలో అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా పైన పేర్కొన్న కోర్సుల్లో తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను వెల్లడించారు. www.braouonline.in; www.braou.ac.in లో పొందొచ్చని అధికారులు ఆమె తెలిపారు.

అదేవిధంగా ద్వితీయ, తతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకు ముందుచేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా ఆగస్టు 31వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు.

పూర్తి సమాచారం కొరకు, ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వ విద్యాలయ హెల్ప్‌డెస్క్ నంబర్లు 738292 9570 /580, 040-36802 90/ 291/ 294/295 టోల్‌ఫ్రీ నెం.1800 599 0101లో సంప్రదించవచ్చని సూచించారు.

డిగ్రీ, పీజీ ఓల్డ్‌బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేక పోయిన వారు, 2015-16 విద్యాసంవత్సరం నుండి 2023-24 వరకు అడ్మిషన్ పొందిఉంటే నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్/డెబిట్ కార్డ్ లేదా టీఎస్ ఆన్ లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించొచ్చు అని వివరించారు. ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేది ఆగష్టు 31 అని తెలిపారు.

ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 18 వరకు ఓటర్ల జాబితాలో సవరణలు

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



ఈనెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 29న సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆ రోజు నుండి నవంబర్ 28 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఓటు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు 2025 జనవరి 1 అర్హత తేదీ అని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను 2025 జనవరి 6న విడుదల చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవి.శ్రీనివాస్‌రావు, నిశాంత్, రజినీకాంత్, ఎండి.నేహాల్ శ్యాంసుందర్, లక్ష్మణ్, సీపీఎం నుండి గాదె ప్రభాకర్‌రెడ్డి, ఎండి. ఫైజుల్లా, జయంత్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, అధికారం చేపట్టిన 8నెలల్లోనే 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయటాన్ని హర్షిస్తూ ఒడ్డెరి కులస్తులు శుక్రవారం మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు వల్లెపు దిలీప్, సంపత్, దారంగుల చంద్ర ప్రకాష్, ఓర్సు రాంబాబులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో లక్ష రుణమాఫీ నాలుగు విడతలుగా చేయడంతో కేవలం వడ్డీలకే సరిపోయిందని మండిపడ్డారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ఆర్టీసీ ఆర్ఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలో శుక్రవారం ఆర్టీసీ ఆర్ఎం విజయభాను కలసిన ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ఆర్ఎంను కలిసి వినతి పత్రం అందించారు. ఎల్కతుర్తి బస్టాండ్‌లో కొన్ని ఆర్టీసీ బస్సులకు హాల్టింగ్ ఇవ్వకపోవడం వల్ల ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి ఎల్కతుర్తి బస్టాండ్‌లో ప్రతీ ఆర్టీసీ బస్సు నిలుపుటకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాక రమేష్, డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, గూడెల్లి నవీన్‌కుమార్, కలకోట వెంకటయ్య, శనిగారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

నవతెలంగాణ-వేలేరు



రాష్ట్ర రైతాంగానికి గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేసి అండగా నిలుస్తుం దని కాంగ్రెస్ జిల్లా నాయకులు, వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ అన్నారు. మండల కేంద్రం వేలేరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోనే 1326 మంది రైతులకు రూ.10కోట్ల15లక్షల వరకు ఇప్పటివరకూ రూ.2లక్షల లోపు రుణమాఫీ జరిగిందన్నారు. సాంకేతిక సమస్యలతో రుణమాఫీకాని రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారిని, హెల్ప్‌డెస్క్‌ను సంప్ర దించాలన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నా రేషన్‌కార్డులు కూడా జారీ చేయలేని చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎద్దేవాచేశారు. మీ తప్పిదాల వల్లా ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాట తప్పదు, మడమ తిప్పదు అని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని బీఆర్ఎస్ నాయకులకు కమీషన్లు దొరకకపోయే సరికి రోడ్డున పడి బ్యాంకుల ముందు దర్నాలు అని నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన భరత్, ఉపాద్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్, అజయ్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ

నవతెలంగాణ-ఆత్మకూరు



అంతరాష్ట్ర దొంగల ముఠా వరంగల్, హనుమకొండ జిల్లాలో సంచరిస్తున్నందున గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సీఐ సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్‌రాష్ట్ర దొంగలు సంచరిస్తున్నారనే ఉన్నతాధికారుల సమాచారంమేరకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి యజమాని తాళం వేసి ఇతర ప్రాంతాలకు, లేక వేరే ఊరికి వెళ్ళినప్పుడు వారికి నమ్మక స్తులైన పక్కింటి వారికి, లేదా ఆత్మకూర్ పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని ఆయన కోరారు. అదేవిధంగా అపార్ట్‌మెంట్లు, కాలనీ వాసులకు సీసీ కెమెరాలు అమర్చుకొవాలని సూచించారు. మీప్రాంతాల్లో అనుమానాస్పదంగా కొత్తవారు సంచరించినా డైయల్ 100కు లేదా ఎస్ హెచ్ఓ 8712685225, 8712685019 ఆత్మకూరు పీఎస్‌కు సమాచారం అందించాలని సీఐ కోరారు.

పీఏసీఎస్ డైరెక్టర్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట




మండలంలోని కొప్పులకు చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్ తండ్రి సాంబయ్య వర్ధంతి శుక్రవారం జరిగింది. ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి సందర్శించి సాంబయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, నాయకులు నిమ్మల మహేందర్, తోకల సమ్మిరెడ్డి, బెరుగు రాకేష్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

రైతు రుణమాఫీ పైన రైతుల పక్షాన నిలిచి 24న మండల కేంద్రంలో తలపెట్టిన రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార్ స్వామి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపైన ఎన్నికల ముందు చెప్పింది ఒకటి, గద్దె నేక్కి చేసింది మరొకటి అని ఆయన విమర్శించారు. రుణమాఫీ కానీ బాధిత రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి ప్రభుత్వంపై పోరాటం సాగిస్తుందన్నారు.

27న కోటగుళ్ళకు రాష్ట్ర గవర్నర్ రాక



నవతెలంగాణ-గణపురం

ఈనెల 27(మంగళవారం)న ఘనపురం మండల కేంద్రంలోని కోటగుళ్ళకు గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ రానున్నారు. దీంతో మండల కేంద్రంలో ముమ్మరంగా పనులు చేపిస్తున్నారు. కాకతీయులు నిర్మించిన కట్టడాలు పరిశీలించేందుకు రాష్ట్ర గవర్నర్ కోట గుళ్లను పరిశీలించి అక్కడి నుండి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి వెళ్లనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. గవర్నర్ రాకతో గణపురం మండల కేంద్రంలో ముమ్మరంగా పనులు చేపిస్తున్నారు.

విద్యుద్ఘాతంతో మేక మృత్యువాత

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో పరుమాల రవికి చెందిన మేక శుక్రవారం విద్యుద్ఘాతంతో మత్యువాతపడింది. బాధితుడు రవి తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలోని సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత కోసం మేక వెళ్ళగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మత్యువాతపడింది. మేక విలువ రూ.20వేలు ఉంటుందని, ప్రభుత్వం స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, అంబటిపల్లి మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్‌రావు జన్మదిన వేడుకలను శుక్రవారం అంబటిపల్లిలోని ఆయన స్వగృహంలో, కాటారం, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు, కాటారం డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు బెంచీల బహూకరణ

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని చల్లగరిగ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన కర్రే అమర్నాథ్‌రెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి అన్నదమ్ములు తల్లి సరోజన కలిసి వారి తండ్రి నరసింహారెడ్డి, వారి నానమ్మ లక్ష్మీ జ్ఞాపకార్థం శుక్రవారం అంగన్‌వాడీ సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో బెంచీలు బహూకరించారు. ప్రజ్వల ఎన్జీవో సంస్థ నుండి శ్రీహరి హాజరై సేంద్రీయ ఎరువులు వాటి వాడకం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంటచేయులకు వెళ్లే మహిళలు ప్రతి పురుగు మందుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన పురుగు మందులు పత్తి చేనులకు పిచికారీ చేసిన రోజు పంటచేళ్లలోకి వెళ్లొద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో కర్రే అశోక్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంభ క్రాంతికుమార్, అంగన్‌వాడీ టీచర్స్ తిరుపతమ్మ కరుణ, శారద, కనక లక్ష్మి, కవిత, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మహాదేవపూర్, పలిమెల మండలం లోని బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు బూత్‌స్థాయి అధికారులకు ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రతి ఇంటిలో ఉన్న ఓటరు ఓటు హక్కులో ఎలాంటి తప్పులు ఉన్నా ఫారం-8 ద్వారా సరి చేయాలని, ఓటర్ లిస్ట్ లో ఎవరైనా చనిపోయిన వారినీ గుర్తిం చి ఫారం-7 నమోదు చేయాలన్నారు. 01.01.2025 వరకు 18 సంవత్స రాలు నిండిన వారిని గుర్తించి నూతన ఫారం -6 నమోదు చేయాలని సూచించారు. బీఎల్‌ఓలు సంబంధిత ఆప్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మహాదేవపూర్ తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లద్, పలిమెల తహసీల్దార్ అనిల్, ట్రైనర్స్ రాజేశ్వర్‌రావు, రాజమొగిలి, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, సీనియర్ సహాయకులు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ సహాయకులు, బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎరుకల సంఘం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రాము

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆదివాసీ ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడిగా దుగ్యాల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతిరి సుభాష్ తెలిపారు. శుక్రవారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని దుగ్యాల రాము ను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... ఆదివాసీ ఎరుకల సంఘంను గ్రామ గ్రామాన కమిటీలు వేసి ఎరుకలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్ని రాజకీయ నాయకుల అండదండలతో నిర్వీర్యం చేస్తున్నారని, ఇలాంటివి ఎక్కడైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం వారిని సన్మానించారు. మంచిర్యాల జిల్లా దుగ్యాల బాపు,జిల్లా యూత్ అధ్యక్షులు అంగిడి ప్రశాంత్, మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరివంచ మండలం ఎరుకల సంఘం అధ్యక్షులు నగేష్, మహాదేపూర్ మండలం అధ్యక్షులు శ్రీరాముల పోషలు, కోశాధికారి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రవి పాల్గొన్నారు.

సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో 1-10-2024 నుండి 30-9-2025 వరకు నిర్వహించుకునే పనులకు గాను హక్కులు పొందడానికి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ మారుతి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. సంవత్సర కాలానికి సులభ్ కాంప్లెక్స్ నడుపుకొని హక్కు, ఫోటోలు చరిత్ర పుస్తకాలు అమ్ముకొని హక్కు భక్తుల ఫోటోలు తీసుకునే హక్కులకు గాను 31-08-2024 ఉదయం 10 గంటలకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా తగిన డిపాజిట్ చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం దేవస్థానం కార్యాలయం 9441641455, 9959766587లో సంప్రదించాలని సూచించారు.

సాయి తిరుమల ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రారంభం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలోని ఆనంద్ థియేటర్ సమీపంలో పట్టణానికి చెందిన మాచర్ల రణదీప్ ఏర్పాటు చేసిన సాయి తిరుమల ఫ్లెక్స్ ప్రింటర్స్‌ను శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం ఫ్లెక్స్ ప్రింటర్స్ యజమాని రణదీప్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ శిరుప అనిల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోజనకర చట్టాలు తెచ్చేందుకు కృషి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజలకు, రైతులకు ప్రయోజనకారిగా ఉండే విధంగా చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో ఆర్‌ఓఆర్ ముసాయిదా చట్టం-2024 అమలుపై వివిధ వర్గాల ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన చర్చా వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 70ఏండ్లుగా సాగు చేసుకుంటున్న రైతుల భూములకు పట్టాదారు పాస్ పుస్తకం లేదని తెలిపారు. అసైన్డ్ భూముల్లో పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు ఏర్పాటు చేయడంతో

నిరుపేదలు జీవనాధారం కోల్పోయారన్నారు. ప్రభుత్వం అందరితో సమాలోచన చేసి చట్టం తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ చర్చా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వేయర్లను నియమిస్తామని, వీఆర్వోల నియామకనికి చర్యలు తీ సుకుంటామని తెలిపారు. రామప్ప చెరువు ఆయకట్టులో ఐదు వేల ఎకరాలు విస్తీర్ణానికి హక్కులు లేకుండా పోయాయని, రైతులు అనేకసార్లు కార్యాలయాల చుట్టూ తిరుగు తూ దరఖాస్తులు అందజేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం చర్చా కార్యక్రమం నిర్వహిస్తూ వారి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కొత్త చట్టం రూపొందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... నూతన ముసాయిదా చట్ట రూపకల్పనలో భాగంగా అభిప్రాయ సేకరణలో ఇచ్చిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలి పారు. చట్ట రూపకల్పనలో భాగంగా ప్రభుత్వం అభ్యంతరా లు సలహాలు, సూచనల కోసం ప్రభుత్వం వెబ్ సైట్ కూడా అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఇలాంటి చర్చా వేదికలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఆర్డీఓ మంగీలాల్, అన్ని మండలాల తహసిల్దార్లు, న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు సంఘాల నాయకులు, రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వే చేపించి హక్కులు కల్పించాలి

100 ఏండ్ల క్రితం భూ సర్వే జరిగింది. సర్వేయర్లను పెంచాలి. మోకా మీద సర్వే జరిపించి అన్ని హక్కులు కల్పించాలి. తాతముత్తాతల నుండి తరాలుగా సేద్యం చేస్తున్న భూములకు చట్ట హక్కులు కల్పించాలి. వీఆర్వో వ్యవస్థను ఏర్పాటు చేసి, ఏ రైతు భూమి ఎక్కడ ఉన్నదో స్పష్టంగా తెలపడంతో పాటు సవరణలు చేసి రైతులకు పట్టాలు జారీ చేయాలి.

\- రవీందర్, ధర్మ సమాజ్ పార్టీ

ఆర్ఓఆర్ చట్టాన్ని ఆహ్వానిస్తున్నాం

ఆర్ఓఆర్ చట్టాన్ని ఆహ్వానిస్తున్నాం. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు 30 సంవత్సరాల డాక్యూమెంట్స్ అడుగుతున్నారు. గ్రామ స్థాయిలో వీఆర్వోలు లేకపోవడం వల్ల పహాని కూడా రాసే వారే లేరు. బై నంబర్లు పెరిగిపోయాయి. పట్టాదారు పాసుపుస్తకాలు రాకపోవడం వల్ల రుణాలు రావడం లేదు. మోకా మీద కొలతలు నిర్వహిస్తే తక్కువ భూమి వస్తున్నది. పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయడం వల్ల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి.

\- మండల రవీందర్‌రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు

నిష్పక్షపాతంగా చేపట్టాలి

ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయి. ఏసీల్లో కూర్చుని అటవీ, ప్రొహిబిటెడ్, అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్ చేసారు. నూతన చట్టంలో రాజకీయాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా చేయాలి. తప్పులు చేసిన అధికారులకు తప్పకుండా శిక్షలు అమలు చేయాలి. ధరణితో రైతులను మోసం చేశారు. అలాంటి పొరపాట్లుకు తావు లేకుండా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

బి రాజలింగమూర్తి, రైతు, జంగేడు గ్రామం

ప్రభుత్వ భూములు చట్టంలో చేర్చాలి

వెనుకటి రాజుల భూములకు, దేవాదాయ, వక్ఫ్ భూములు, క్రైస్తవ భూములు, ప్రభుత్వ రంగ భూములు చట్టంలో చేర్చాలి. గ్రామకంఠం భూములకు సర్వే నంబర్లు లేవు. సర్వే నంబర్లు పొందుపరుస్తూ విస్తీర్ణం పేర్కొనాలి. గిఫ్ట్ డీడ్‌లో సవరణలు చేయాలి. సాదాబై నామా విచారణలో తహసీల్దార్ లకు, ఆర్డీఓకు అధికారాలు కల్పించాలి. సెక్షన్ 8 ప్రకారం యజమానులకు హక్కులు కల్పించాలి. ఆధారాలు లేని భూములకు చట్టాలు తేవాలి. కె రవికుమార్, తహసీల్దార్, మల్హర్ మండలం ఆబాది భూములకు తహసీల్దార్‌ల వద్ద రిజిస్టర్లు లేవు. క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి.

\-ఇనగాల కృష్ణమూర్తి, వీఆర్ఓల సంఘం జిల్లా అధ్యక్షులు



చంద్రయాన్-3 నమూనా ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జూకల్ గ్రామంలో విద్యార్థులతో చంద్రయాన్ నమూనా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు రాధికారాణి మాట్లాడుతూ..... విజ్ఞాన శాస్త్రానికి ఆవిష్కరణలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. మనిషి మెదడులో దాగి ఉన్న ఆలోచనలకు తార్కాణం ఆవిష్కరణలు అని చెప్పారు. యావత్ భారత దేశం కాకుండా ప్రపంచం మొత్తం ప్రేరణ పొంది స్ఫూర్తిగా తీసుకున్న గొప్ప ఆవిష్కరణ చంద్రయాన్ 3 అని కొనియాడారు. చంద్రయాన్-3 అంతరిక్షంలోకి అడుగుపెట్టిన రోజు ఈరోజు కావడం తో దానికి గుర్తుగా యావత్ భారతదేశం దీనిని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ముందంజ

- ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇస్రో కృషి అనిర్వచీయమైనదని, ఇస్రో సైంటిస్ట్‌ల అవిరళ కృషితో చంద్రుడి దక్షిణధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా నూతన చరిత్రను సృష్టించిందని మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవ రెడ్డి అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పాఠశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇస్రో సైంటిస్టులు చేసిన మహోన్నతమైన అవిరళ కృషితో చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిందని అన్నారు. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారతదేశం కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో చాటిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ నాయక్, కామిడి సతీశ్‌రెడ్డి, చంద్రకల, యాదగిరి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో విచారణ చేపడతాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎల్‌ఆర్‌ఎస్-2020లో ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఇరిగేషన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8310 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో సక్రమంగా డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయకుంటే మళ్లీ మొబైల్, మీ సేవా కేంద్రాల ద్వారా అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తుల వెరిఫికేషన్ కోసం 56 టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు విచారణ నిర్వహణకు వారు వస్తారని సంబంధిత డాక్యు మెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌గా మయాంక్ సింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



కాటారం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్‌గా మయాంక్‌సింగ్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం రెవెన్యూ డివిజన్ తోపాటు రాష్ట్రంలో సబ్ కలెక్టర్ హెూదా పొందిన మరో ఆరు రెవెన్యూ డివిజన్లకు ఐఏఎస్ కేడర్ కలిగిన సబ్ కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఏడాది కాలంలోనే సబ్ కలెక్టర్ హెూదా.. కాటారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ గతేడాది ఆగస్టు 25న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ సమీపించడంతో హుటాహుటిన ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రారంభించారు. జిల్లా భూ సేకరణ విభాగంలో పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ నారాయణను ఆర్డీఓగా నియమించారు. ఎన్నికల కోడ్ ఉండటంతో ఆర్డీఓ కార్యాలయానికి అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది, ఇతరత్రా సామగ్రి ఏర్పాటు చేయలేదు. క్రమక్రమేనా ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదుట ఏర్పాటు చేసిన ఆర్డీఓ కార్యాలయం బోర్డును సైతం తొలగించారు. దీంతో ఆర్డీఓ కార్యాలయం కాగితాలకే పరిమితమైంది తప్ప కార్యాచరణకు నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఈ ఏడాది జూన్ 19న రాష్ట్రంలో 13 రెవెన్యూ డివిజన్లకు ఆర్డీఓ పోస్టుకు బదులుగా ఐఏఎస్ అర్హత కలిగిన సబ్ కలెక్టర్ హోదా పోస్టుకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటై ఏడాది కాలంలోనే సబ్ కలెక్టర్ పోస్టింగ్ కేటాయించారు. ఇకనుంచి సబ్ కలెక్టర్ విధుల్లో ఉండనున్నారు. కార్యాలయం లేకపోవడంతో ఎక్కడి నుండి పరిపాలన కొనసాగిస్తారని తెలియాల్సి ఉంది.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ- చిట్యాల(మొగుళ్ళపల్లి)

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో మొగుళ్ళపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దాతల సహకారంతో రంగాపురం గ్రామంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇదే గ్రామం మాదిరిగా అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఇతర నేరాలను సులభంగా అరికట్టవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బలుగూరి సంతోష్ రావు, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, చిట్యాల సర్కిల్ సీఐ మల్లేష్, మొగుళ్ళపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గణపురం ఎస్సైలు అశోక్, శ్రావణ్ కుమార్, ప్రసాద్, సందీప్, అశోక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం-2024 పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆర్థికవృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం-2024 తెలియచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం-2024 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పుస్తకంలో అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్ర వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థికవృద్ధి, ఉపాధి అవకాశాలను తెలియజేస్తూ ప్రణాళికాశాఖ ఈ పుస్తకాన్ని తయారు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అ భ్యర్థులకు ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుంద ని అన్నారు. సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్, గణాంక అధికారి బి జవహర్‌లాల్, ఉప గణాంక అధికారులు కె అలివేలు, కె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాబర్డ్ ఎస్టీసీసీఎస్‌లో టెస్కాబ్ చైర్మన్ మార్నేని

నవతెలంగాణ-నయింనగర్



ముంబై నాబర్డ్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య (ఎన్ఏఎఫ్ ఎస్సిఓబి)వారి ఆధ్వర్యంలో స్వల్ప కాలిక సహకార క్రెడిట్ విధానాలపై (ఎస్టిసిసిఎస్) నాబర్డ్ చైర్మన్ షాజీకెవి ముఖ్య అతిథిగా నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్‌మార్నేని రవీందర్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ డైరెక్టర్లు కొండూరు రవీందర్‌రావు, చిట్టి దేవేందర్‌రెడ్డి, భోజారెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సిజిఎం జ్యోతి, మెదక్ డిసిసిబి సీఈఓ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వొడితెల సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి మండలంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేసి శుభ కార్యక్రమాల్లో పాల్గొని కార్యకర్తలను పరామర్శించారు. మండల కేంద్రంలో ఆల్లకొండ రాజు నూతన గృహప్రవేశంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఆల్లకొండ రాజు సంధ్య దంపతులను శాలువాతో సత్కరించి దీవించారు. వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అనంతరం మండల కేంద్రం చెందిన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగం రాజు అనారోగ్యంతో బాధపడుతుండడంతో, ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ తో మాట్లాడి మంచి వైద్యం చేపించుకోవాలని సూచించారు. తనవంతు సహాయంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎల్తూరిస్వామి, శేషగిరి, గొల్లె మహేందర్, మార్కెట్ డైరెక్టర్ తంగడ మహేందర్, మాజీఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు,రాజ్‌కుమార్, వినయ్‌కుమార్, చిట్టిగౌడ్, విక్రమ్ గౌడ్ తదితరులున్నారు.

టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కో-కన్వీనర్‌గా కోర్నెల్

నవతెలంగాణ-ఆత్మకూర్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో- కన్వీనర్‌గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి నత్తి కోర్నెల్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎస్సీ డిపార్ట్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నత్తి కోర్నెల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖకు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, హనుమకొండ ఎమ్మెల్యే నాయని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి సాయ శక్తుల కృషి చేస్తానని తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ వేలేరు కన్వీనర్‌గా భూపతిరాజ్

నవతెలంగాణ-వేలేరు



బీఆరెస్ పార్టీ వేలేరు గ్రామ కన్వీనర్ గా ఇట్ట బోయిన భూపతి రాజ్‌ను నియమితులయ్యా రు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ తాటికొండ రాజయ్య నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూపతిరాజ్ తననియామకానికి సహకరించిన మాజీ జడ్పీటీసీ చాడసరిత, మండల అధ్యక్షులు మరిజె నర్సింహారవు, మాజీ వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్, కాయిత మాధవరెడ్డి, సురేష్, సంపత్, జానీ, ఫారుక్, ప్రవీణ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరా మహిళాశక్తిలో ప్రతిభను చాటాలి

- డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్

నవతెలంగాణ-పర్వతగిరి



మహిళా సంఘాల సభ్యులను వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో వర్ధన్నపేట మహిళలు తమ ప్రతిభను చాటి జిల్లాలో ముందు వరుసలో నిలవాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్ అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో శుక్రవారం కావేరి గ్రామైక్య సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా శక్తి మొబైల్ క్యాంటీన్ సన్నాహక సమావేశానికి ఆయన హాజరై నిర్వాహకులతో మాట్లాడి విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి మొబైల్ క్యాంటీన్ కు అవసరమగు పెట్టుబడినీ అందించుటకు కృషి చేస్తామన్నారు. ఇల్లంద మహిళలు మహిళా శక్తి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని జిల్లాలో అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు. సమావేశంలో డిఆర్డిఏ హెచ్ఆర్ ఏపిఎం ధర్మేందర్, సీసీ గోలి కొమురయ్య, వివో ప్రతినిధులు స్వప్న, మాధవి, వివో ఏలు రమ్య, శోభ, కత్తి స్రవంతి, రమాశ్రీ, మణికంత, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధించాలి

నవతెలంగాణ-నెక్కొండ



విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధించాలని నెక్కొండ మండల నోడల్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. నెక్కొండ మండలంలోని చిన్నకొర్పోలు ప్రాథమికోన్నత పాఠశాల, సూరిపల్లి ప్రాథమిక పాఠశాలలను మండల నోడల్ ఆఫీసర్ రవికుమార్ సందర్శించారు. పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించారు. దీనిలో భాగంగా ఫౌండేషన్ లిట్రసి అండ్ న్యూమరసి అమలు తీరుతెన్నులను పరిశీలించారు. కార్యకమంలో ఉపాధ్యాయులు, సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి దయాకర్



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అలంకాని పేటలో ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ఎంపీడీవో దయాకర్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో తిరుగుతూ అవగాహన కల్పించారు. స్వచ్ఛతనం -పచ్చదనంల కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో దోమలు పెంపొంది వ్యాధులను కలుగజేస్తాయన్నారు. అలంకాని పేటలో జెడ్పి ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పూర్తి అయిన డ్రింకింగ్ వాటర్ పనులను పరిశీలించారు. పాఠశాలలో పచ్చదనం కోసం మొక్కలను విరివిగా నాటి సంరక్షించే బాధ్యత టీచర్లు తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి బాలకష్ణ, ఈజిఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గీసుగొండ : వర్షాకాలం సీజనల్ వ్యాధులను దష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా వుండి సైడ్ డ్రైన్ లలలో,నిటినిల్వలు వున్నచోట ఆయిల్ బాల్స్ ఉపయోగించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహన అధికారి రాంరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా పట్ల ప్రజలకు అవగాహన కలిపించి తగు జాగ్రత్తలు పాటించెలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ కమలాకర్, ఎంపీఓ ప్రభాకర్, ఎపిఓ చంద్రకాంత్, పంచా యతి కార్యదర్శి షకీల్‌అహ్మద్,ఆశకార్యకర్తలు,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ సహించేది లేదు : ఎస్ఐ

నవతెలంగాణ-దేవరుప్పుల



ప్రభుత్వ భూములు, వాగులు చెరువుల నుండి అక్రమంగా ఇసుకను, మట్టిని తరలించవద్దని ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సజన్ కుమార్ అన్నారు. అధికారులు హెచ్చరించినా మట్టి రవాణా ఆగడం లేదని మైనింగ్,రెవిన్యూ సహా ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండానే గుట్టుచప్పుడు కాకుండా మట్టి తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అందులో భాగంగానే గురువారం సాయంత్రం మండల కేంద్రం నుంచి ట్రాక్టర్లలో ట్రాక్టర్ డ్రైవర్లు అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమయంలో మా సిబ్బందితో కలిసి అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి అనంతరం మట్టి ట్రాక్టర్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



నవతెలంగాణ-జనగామ

గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జనగామ జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డిఎస్.చౌహన్ వసతి గృహాలను తనిఖీ చేయాలని నాణ్యమైన భోజనం అందుతున్నదా ? లేదా ? ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించడంతో జిల్లా కేంద్రంలోని హనుమకొండ రోడ్‌లో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సివిల్‌సప్లై అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి అనంతరం స్టాకును పరిశీలిస్తూ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం కొరకు నాణ్యమైన విద్య తో పాటు మంచి భోజనం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ భోజనం మంచిగా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో మెలుగుతూ విద్యలోరాణించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంటసివిల్ సప్లై డిఎం హథిరాం, పౌరసర ఫరాల అధికారిని సరస్వతి, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సివిల్ సప్లై డిటి శ్రీనివాసరావులు ఉన్నారు.

29న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 29న జనగామ జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పర్యటన నిమిత్తం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి గవర్నర్ ప్రిన్సి పల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా లోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని వివిధశాఖలను సందర్శించి, పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అందుకు తగిన అన్ని ఏర్పాట్లపై జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జనగామ మండలంలోని ఓబులకేశ్వాపూర్ గ్రామపంచాయతీలో గల వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద గల మినీఆడిటోరియంను సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 20 మంది రచయితలు, కళాకారులు, జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.

రోడ్ల మరమ్మతులు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, భోజన వసతులు, తాగునీటికి సంబంధించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీపై రైతులు ఆందోళన చెందవద్దు : డీఏవో రామారావు



నవతెలంగాణ-లింగాలఘణపురం

అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా రుణమాఫీ అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ అన్నారు. శుక్రవారం మండలం లోని బండ్ల గూడెం రైతు వేదిక ను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.రుణ మాఫీ కొరకు రైతు ల నుండి సేకరిస్తున్న అప్లికేషన్ ప్రాసెస్ ను అడిగి తెలుసుకున్నారు. రైతు లకు రుణ మాఫీపై అవగాహన కల్పించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా రుణమాఫీ అవుతుందన్నారు.

జిల్లాకు నూతనంగా వచ్చిన డిఏఓ రామారావునాయక్‌ను రైతులు, అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎవో వెంకటేశ్వర్లు, ఏఈవోలు స్పందన, వెన్నెల, రైతులు నాయకులు పాల్గొన్నారు.

'ఏకలవ్య' కార్పొరేషన్ నిర్ణయం అభినందనీయం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలోని ఎరుకల సామాజిక వర్గాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయా లన్న నిర్ణయం అభినందనీయమని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సాయిలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం ఎరుకల తెగ ప్రజలు చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితమే కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే కార్పొరేషన్ పదవిని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి బాధ్యతలకే చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుతో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవసాని సురేష్, అంగిడిఎల్లయ్య, అంగిడి సోమయ్య, నరసయ్య, మానుపాటి అశోక్, అంగిడి కృష్ణ, రామ చందర్, మల్లమ్మ, కొమరయ్య, వెంకట్ పాల్గొన్నారు.



సోహం అకాడమీ రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ శిక్షణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యా రంగంలో నూతనోదయాన్ని చూపించే లక్ష్యంతో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్' పేరిట ప్రభుత్వ పాఠశాలలైన కేజీబీవీ బచ్చన్నపేట టీఎస్ ఎంఎస్ బచ్చన్నపేట ఎంజేపీఈటీ బాయ్స్ బచ్చన్నపేట లో 7, 8, 9, 10 తరగతులకు చెందిన 671 మంది విద్యార్థులకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల రోబోటిక్స్ ఇంచార్జు పాల్గొన్నారు. రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు కోమరగిరి సహదేవ్ ప్రోగ్రాం వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ గారు మాట్లాడుతు3 రోబోటిక్స్ అనే ఉత్తేజకరమైన ప్రపంచానికి విద్యార్థులను పరిచయం చేయడం, వారి సమస్య పరిష్కార నైపుణ్యాలను , సృజనాత్మకమైన ఆలోచన నైపుణ్యాలను పెంపొందించడానికి ఈకార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ కోఆర్డినేటర్, ఇంజనీర్స్, క్లబ్ కోఆర్డినేటర్స్,ఇన్నోవేషన్ కోచ్స్ సంతోష్, సాకేత్, ఉమా ,శ్రావణి, భార్గవి ,హర్షిత , కావ్య ,మౌనిక , శిరీష ,సౌమ్య, శ్రీవాణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయండి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారుల ను ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణ పనులను శుక్రవారం కమి షనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా క్యాంటీన్ లో పూర్తిచేసిన ప్లాస్టరింగ్ పనులను పరిశీలించిన కమిషనర్ క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పెయింటింగ్ పనులను త్వరి తగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిఈ రవి కిరణ్, ఏఈ రాగి శ్రీకాంత్, టిఎంసి రమేష్, సిఓ రజిత తదితరులు పాల్గొన్నారు.



నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

- ఈనెల 30న ఛలో హైదరాబాద్
- ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ నాయకుడు కొత్తపల్లి రవి



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలతో పాటు కళాశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నాన్‌టీచింగ్ సిబ్బందితో ఛలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో రవి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కస్తూర్బాగాంధీ పాఠశాల, కళాశాలలోబోధన సిబ్బంది వయస్సు 65 ఏళ్లకు పెంచాలని, పదవి విరమణ పొందిన సిబ్బందికి రూ.5 లక్షల సహాయాన్ని అందించాలన్నారు. చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి నెలకు రూ.18వేలు చెల్లిస్తూ పీఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా బోధనలో ఉన్న అన్నిశాఖల వారికి సమాన వేతనాలు ఇవ్వకుండా తేడాలు చూడటం సరికాదన్నారు. లోపాలను రాష్ట్ర ప్రభుత్వంసరిచేయాలని డిమాండ్ తొ ఆగస్టు 30న ఛలో ఎస్పిడి కార్యాలయం జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. హైదరాబాదులోని స్కూల్ ప్రాజెక్ట్ ఆఫీస్ (ఎస్పిడి) ముందు ఉదయం 11 గంటలకు జరిగే దర్నాలో నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏరియాకమిటీ కార్యదర్శి షరీఫ్, పద్మ, సుమలత, లక్ష్మి, లత పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-బచ్చన్నపేట



నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి జిల్లా సందీప్‌కుమార్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం మండలం కేంద్రంలో ఎర్రకోకుల కనకవ్వ-చంద్రయ్య కూతురు సాహిత్య (భార్గవి) వివాహానికి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్వాల ఎల్లయ్య ,ఎద్దు హరీష్, హరికృష్ణ, జంగిటి సిద్ధులు, ఏనుగుల రాజేష్, అఖిల్ మాల, నీల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యుత్ సమస్యపై చర్చ

నవతెలంగాణ-లింగాలఘణపురం

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి విద్యుత్ శాఖ సమీక్ష సమావేశం ఎంఎల్ఏ కడియం శ్రీహరీ తో పాటుగా కలిసి మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని మండలంలోని పలు గ్రామాలలోని విద్యుత్ సమస్యలపై చర్చించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని గుమ్మడివెల్లి మినీ డైరీ లబ్ధిదారులు అకాల మృతిచెందిన గోసంగి శ్రీను కుటుంబ సభ్యులకు నక్క రమేష్, పాలమాకుల రత్నం, గువ్వల బాషా, గోసంగి శంకరయ్య , చీటకోడూరు సారాయ, నక్క శ్రీను, గువ్వల కళ్యాణ్ రూ.4వేలు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు.

జీపీ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారంలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం స్లాబ్ వేస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పనులను పరిశీలించారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ కవిత, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, ఎస్సీ సెల్ మండల నాయకులు జిల్లా కనకయ్య, చల్ల వెంకన్న, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే అక్బర్ పాషా,చౌద రాఘవులు, అన్వర్,లచ్చు నాయక్, అశోక్‌లు పాల్గొన్నారు.


నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు

నవతెలంగాణ-ములుగు

2014 ఆగస్టు 23న గత ప్రభుత్వం జీవో నెంబర్ 28ని అమలులోకి తెచ్చితెలంగాణ ఉద్యోగుల పాలిట మరణ శాసనం లిఖించిందని తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధాన కార్యదర్శి మంకిడి రవి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 23న శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఏ రాష్ట్ర ప్రభుత్వానికి రాని అవకాశం నూతన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిందని, కానీ గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానమే కావాలని జీవో ని విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టిఇఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ మద్దతు తెలిపారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రమణరావు సూచించారు. 23 ఆగష్టు శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు పర్వత రమణారావు మాట్లాడుతూ రానున్న రోజులలో విజ్ఞాన శాస్త్రానిదే పెద్దపీటని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమచుట్టూ ఉన్న మూఢ విశ్వాసాలనువీడి శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రయాన్ 1,2, 3 లపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన , చిత్రలేఖనం , పోస్టర్ తయారు మొదలైన పోటీలు నిర్వహించారు. వివిధ పోటీలను వారు పర్య వేక్షించారు. పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మనుజేందర్‌రెడ్డి, కళ్యాణి మాట్లాడుతూ, ఎదుగుతున్న భారతంలో విద్యార్థుల పాత్ర ఆవశ్యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పోస్టర్లు, మోడళ్లను ప్రదర్శించి విజేతలను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్‌కుమార్,వాణి,అశోక్, కుమారస్వామి, రజని ప్రియదర్శిని, దేవయ్య, రాజేశ్వర్ రావు, లలిత్ కుమార్, సునీత, నర్సింగరావు, కుమారస్వామి, జయాంజలి తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం ఆగస్టు 24, 2024
www.navatelangana.com



బుడిగ సతీష్‌గౌడ్ చేయూత...

వయనాడ్ బాధితులకు రూ. 50వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు

కేరళ రాష్ట్రం వయనాడ్‌లో వరద బీభత్సంలో సర్వం కోల్పోయిన ప్రజలకు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బూడిగే సతీష్‌గౌడ్ చేయూతనిచ్చారు. రూ.50వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి సీతక్కకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవత్వంతో తన వంతు సహాయంగా మంత్రి ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి అందజేస్తామని అన్నారు. విపత్తు వచ్చిన సందర్భంగా ప్రజలందరూ మానవతా దృక్పథంతో స్పందించి వయనాడ్ బాధితులను ఆదుకోవాలని కోరారు.

వికాస్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవం



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని వికాస్ స్కూల్‌లో శుక్రకారం జాతీయ అంతరిక్ష దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండి విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, ఎస్సే రైటింగ్, అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన ఎగ్జిబిషన్ వంటి అంశాలతో పాటు సెమినార్స్ నిర్వహించారు. విద్యార్థులు అనేక రకాల స్పేస్ షిప్పులు, అలాగే రోవర్లని తయారుచేసి ప్రదర్శన చేయడం జరిగింది. అంతరిక్ష పరిశోధనలో భారతదేశం, చంద్రయాన్ 3 వంటి అంశాలపై విద్యార్థులు సెమినార్స్ ఇచ్చారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు అంతరిక్షంలో కూడా ప్రపంచ దేశాల కంటే ముందుందని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయతను అలవర్చుకొని భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి'




నవతెలంగాణ-తొర్రూరు

జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం తొర్రూరు హై స్కూల్‌లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన క్విజ్ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు జీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పిల్లలు అంతరిక్షానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవాలని, అలాగే భారతదేశం అంతరిక్షరంగంలో గొప్ప విజయాల సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సైన్స్ ఉపాధ్యా యులు చంద్రమౌళి, వందన, జ్యోతి ,యాకస్వామి, రేణుకా దేవి, శ్రీనివాస్ క్విజ్ మాస్టర్స్ వందన, జ్యోతి, జావిద్ పాషా, వీరేశం పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- సీఐ సర్వయ్య



నవతెలంగాణ-ఇనుగుర్తి

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో సైబర్ క్రైమ్, క్రమశిక్షణ, ర్యాగింగ్, బాల్య వివాహాలు, చీటింగ్ అవగాహన సదస్సు కేసముద్రం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 155260 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని చదువులో ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థినిలకు ఏమైనా ఆపద సంభవిస్తే షీ టీంకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె రూపా రాణి, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి : కొత్తపల్లి రవి

నవతెలంగాణ-పెద్దవంగర

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. చిన్నవంగర కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం బోధనేతల సిబ్బందితో కలిసి ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం కస్తూర్బా గాంధీ పాఠశాల, కాలేజీల్లో పని చేసే బోధన సిబ్బంది వయస్సు 65 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్ అయిన వాళ్ళకి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని అన్నారు. చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి నెలకు రూ.18000 చెల్లిస్తూ, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యా బోధనలో ఉన్న అన్ని శాఖల వారికి సమాన వేతనాలు ఇవ్వకుండా తేడాలు చూడటం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ లోపాలను వెంటనే సరి చేయాలని కోరారు. ఆగస్టు 30న ఛలో హైదరాబాద్ ఎస్‌పీడీ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏరియా కమిటీ కార్యదర్శి ఎండీ షరీఫ్, కేజీబీవీ బోధనేతర సిబ్బంది పద్మ, మహేశ్వరి, సుమలత, సుజాత, లక్ష్మి వెంకటమ్మ, సుమతి, లత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ సేన సోషల్ మీడియా అధ్యక్షుడిగా వెంకన్న

నవతెలంగాణ-గార్ల



సేవాలాల్ సేన గార్ల మండల సోషల్ మీడియా మండల అధ్యక్షుడిగా మండలం లోని ముత్తితండా గ్రామానికి చెందిన ధారావత్ వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సేవా లాల్ సేన మండల అధ్యక్షులు గుగులోత్ సాయి కుమార్ చేతుల మీదుగా వెంకన్న నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సేవా లాల్ మహరాజ్ ఆశయాల ను,గిరిజనుల సంస్కృతి,సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు సోషల్ మీడియా ను వేదికగా చేసుకుని సంఘం అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తానని చెప్పారు.

ఉద్యోగులకు గొడ్డలి పెట్టుగా మారిన సీపీఎస్‌ను రద్దు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు

నవతెలంగాణ-గార్ల(డోర్నకల్)



ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు గొడ్డలిపెట్టుగా మారిన సీపీఎస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను తీసుకొచ్చిన జీఓ 28ను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆగష్టు 24 దినాన్ని పురష్కరించుకొని శుక్రవారం భోజన విరామ సమయంలో బ్లాక్ డేను పురష్కరించుకొని డోర్నకల్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశా రు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేశారని, అ విధంగానే రాష్ట్రంలో కూ డా సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, సాహెబ్ అలీ, బట్టు శంకర్,అమీనా, సీతారాములు, ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆ భూమి గ్రామానికే చెందేలా చూడాలి

మంత్రులకు అఖిలపక్ష పార్టీల నాయకుల వినతి

నవతెలంగాణ-బయ్యారం

బయ్యారం గ్రామంలో చౌదరి మైనింగ్ కంపెనీ(సిఎంసి) గ్రామ కంఠం భూమిని గ్రామానికే చెందేలా చర్యలు తీసుకోవాలని అక్లపక్ష పార్టీల నాయకులు కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యను, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌ను, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును, మినిస్టర్ కోటర్స్‌లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మండలంలోని అఖిలపక్షం పార్టీల నాయకులు కలిసి విన్నతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. బయ్యారం బస్టాండ్ సమీపంలో 1800 గజాల విలువైన స్థలం 15 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉందని తెలిపారు. బయ్యారం గుట్టపై మైనింగ్ నిర్వహించిన గోగినేని శేషగిరిరావు నుండి గ్రామానికి లభించిన ఈ స్థలాన్ని కబ్జా చేయడానికి శేషగిరిరావు కుమారుడిని అడ్డం పెట్టుకుని మండలానికి చెందిన



భూక్యా శ్రీరాం, ఆంగోత్ ఏసు, భూక్య హరిరాం తదితరులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.

మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడడం, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చర్చలో ఉండడంతో ఇక్కడ స్థలాల విలువ పెరిగిందని పేర్కొన్నారు. ఈ స్థలం ద్వారా భవిష్యత్తులో బయ్యారం అభివృద్ధి అవసరాలు తీర్చుకోవచ్చని అఖిల పక్షం భావించి అనేక వ్యయ ప్రయాసలకోర్చి ఈ స్థలాన్ని రక్షిస్తూ వచ్చిందని తెలిపారు. 15 సంవత్సరాలుగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షిస్తున్నదని అన్నారు. ఇప్పుడు రెవెన్యూ ఉద్యోగి భూక్యా శ్రీరాం ఆ స్థలాన్ని కొనుగోలు చేశానని చెప్పి అందులో నిర్మాణం చేయిస్తున్నాడని అన్నారు. గ్రామాభివద్ధి స్థలాన్ని కబ్జా చేయడాన్ని నివారించాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మూల మధుకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఐ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ములుకూరి జగ్గన్న, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మండ రాజన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సీపీఐఎంఎల్ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు నామ బాబురావు, బీఆర్ఎస్ నాయకులు గంగుల సత్యానారాయణ, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, రాసమల్ల నాగేశ్వర్ రావు, పగడాల శ్రీనివాస్, వెంకటపతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ మురళీధర్‌రావు



నవతెలంగాణ -మరిపెడ

వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు, గురుకుల పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ జి మురళీధర్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను స్థానిక ఎంపీడీవో పి విజయతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. 425 మంది విద్యార్థులు ఉన్న హాస్టలకు వసతులు లేవని, బాలికలకు సరిపోను స్థానపు గదులు, మరుగుదొడ్లు లేవని అన్నారు. వంటశాల, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులతో ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ రవి, ఎంపీడీఓ విజయ, డీపీఎంవో వనకర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, హెల్త్ సూపర్వైజర్ కృష్ణ, ఏఎన్ఎంలు జె సరళదేవి, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బుడగ జంగాల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కె శ్రీనివాస్, బి హరినాయక్



నవతెలంగాణ-గార్ల

పొట్ట కూటి కోసం సంచార జీవితం గడుపుతున్న బుడగ జంగాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామంలో బుడగ జంగాల కాలనీలో పలు సమస్యలపై శుక్రవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషజ్వరాల ప్రభావం అధికంగా ఉన్న తరుణంలో ఫాగింగ్ చేపట్టాలని, రోడ్లు బురద మాయంగా ఉన్నాయని, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రెయినేజీ లు అసంపూర్తిగా, వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బుడగ జంగాలకు కుల ధృవీకరణ పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణలో బుడగ జంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అధ్యయనం చేసిన సమస్యల పరిష్కారానికి 29న తహసీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రవీణ్, కుల పెద్దలు సాయిరాం, సమ్మయ్య, యం వీరన్న, బి వెంకటేష్, సమ్మయ్య, కె లక్ష్మయ్య, రమేష్, కోటయ్య, కొండల్ తదితరులు ఉన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి

- రూ. 25 లక్షలతో 15 వార్డులలో వీధిలైట్లు ఏర్పాట్లు
- మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్

నవతెలంగాణ-మరిపెడ

ప్రజల భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని, రూ. 25లక్షలతో 15 వార్డులలో వీధిలైట్లు ఏర్పాట్లు చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌ఫర్సన్ గుగులోతు సింధూరరవినాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ ఎస్సీ కమ్యూనిటీ హాల్(అంబేద్కర్ భవనం)లో మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి సింధూర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్



కూరగాయల మార్కెట్ గత రెండు సంవత్సరాల నుండి ఫస్ట్ ఫ్లోర్ నిరుపయోగంగా ఉంటుందని దీనిని వివిధ రకాల బ్యాంకులకు, విద్యాసంస్థలకు ఇన్స్టిట్యూట్, కోచింగ్ సెంటర్లకు కేటాయించడానికి జిల్లా కలెక్టర్ అనుమతిని కోరినట్లు తెలిపారు. అంగడి తైబజార్ కాంట్రాక్టర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ:8 లక్షల1వెయ్యితో కాంట్రాక్టర్ టెండర్ పలికినట్లు తెలిసిందని, మున్సిపాలిటీలో ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడిచెత్త, సేకరించడానికి సుమారు రూ.25 లక్షలతో రెండు ట్రాక్టర్లను కొనుగోలు చేయాలని కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధి 11వార్డులలో 190 వీధిలైట్లను ఏర్పాట్లు చేయడానికి రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనుల బిల్లులకు కౌన్సిలర్ల అనుమతిని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఎడెల్లి పరశురాములు, కిషన్ నాయక్, హతిరామ్‌నాయక్, భయ్యా బిక్షం, గంధసిరి ఉపేంద్ర, ఊరుకొండ శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్, మున్సిపల్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కానరాని పచ్చదనం-పరిశుభ్రత ?

- అధికారుల నిర్లక్ష్యంతో పేరుకుపోతున్న చెత్తాచెదారం

నవతెలంగాణ -మరిపెడ

మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల చెత్తాచెదారం పెరిగిపోయి దోమల ఈగలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉన్నాయి, ఈ వార్డు పరిధిలో ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత పాటించాలని ఆదేశించినప్పటికీ మరిపెడ మున్సిపాలిటీ అధికారులకు మాత్రం చెవ్వును పట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. పట్టణంలోని పారిశుద్ధ్యం శుభ్రతపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు జాతీయ రహదారులు కలిసే కూడలిలో మహబూబాద్ క్రాస్ రోడ్డు వద్ద మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం చుట్టూ పిచ్చి



చెట్లు విపరీతంగా పెరిగిపోయి అందరికండ్ల ఎదురుగా కనబడుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోకుండా దానిని శుభ్రం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ ప్రాంతంలోని పలువురు వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల ఈగలతో జుర్రు మంటున్నాయని. శానిటేషన్, పారిశుద్ధ్య పనులు పట్టణ కేంద్రాల్లోనే ఇలా ఉంటే మారిమారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన తండాల పరిస్థితి ఎలా ఉంటుందో మనం ఒక్కసారి అర్థం చేసుకోవచ్చు అంటున్నారు. అట్లాగే ఇక్కడే కాకుండా పట్టణం పరిధిలోని బక్కరూప్లా తండాలో ఇండ్ల మధ్య పెంట కుప్పలు పోస్తున్నారని, దుర్వాసనతో దుర్గంధం వెదజల్లుతున్నాయని ఆ తండ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూన్య తండా, ఆర్లగడ్డ తండా, దుబ్బ తండా, చొక్ల తండా పారిశుద్ధ్యం కాలవల్లో మురుగునీరు పెరిగిపోయిందని వారు తెలిపారు. పారిశుద్ధ్యం సానిటేషన్ కోసం లక్షల ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్న మున్సిపాలిటీ అధికారులు పనిలో మాత్రం కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పట్టణ కేంద్రంలో పారిశుద్ధ్యం తొలగించాలని కోరుతున్నారు.

బీసీలను అణచివేస్తున్న పాలకులు : ఐఎల్‌పీఏ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు దాటినా, మండల్ కమిషన్ నివేదిక సమర్పించి 40 ఏండ్లు దాటినా బీసీలకు న్యాయం జరగడం లేదని, తరతరాలుగా బీసీలను అన్ని రంగాల్లో పాలకులు అణచివేస్తున్నారని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్(ఐఎల్‌పీఏ) రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. ఈ నెల 25న హైదరాబాద్ మాసాబ్ టాంక్, జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియంలో నిర్వహించే న్యాయవాదుల రాష్ట్ర సదస్సును న్యాయ వాదు లు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సదస్సు వాల్ పోస్టర్ ఆవి ష్కరించి ఆయన మాట్లాడారు. బ్రిటీష్ పాలనలో 1931లో జరిగిన బీసీ జన గ ణన తర్వాత ఇప్పటివరకు జనగణన చేయకుండా రాజకీయ పార్టీలు అడ్డుపడుతున్నాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరచిన బీసీ కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ తాత్పర్యం చేస్తుందని అన్నారు. సదస్సుకు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందతో, బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభరణం కష్ణమోహన్ హాజరవుతున్నారని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, అధ్యక్షులు కూనూరు సురేష్‌కుమార్, కోశాధికారి సంగెం రవీందర్, ఈసీ మెంబర్లు ప్రశాంత్, అనిల్, న్యాయవాదులు రజనీ కాంత్, కందుల సుధారాణి, రావుల రమేష్, పులి వసుందర్, స్వామి, రాజుకుమార్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విలాస్‌రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు సన్నిహితుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విలాస్ రావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విలాస్‌రావుతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు రంజిత్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రవణ్, నాగరాజు, మహేష్, సిద్దు పాల్గున్నారు.



25న విశ్వ సమాజం అవగాహన సదస్సు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 25న మండల కేంద్రంలో జరిగే విశ్వ సమాజం అవగాహన సదస్సును జయప్రదం చేయాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, మండల మెడికల్ నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కోరారు. స్థానిక తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద శుక్రవారం సంబంధిత పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశాలను విశ్వ సమాజం గుర్తించి జీవ కారకాలుగా నామకరణం చేయడం అభినందనీయం అన్నారు. 25న మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో నిర్వహించే సదస్సును ప్రజలందరూ పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం నాయకులు వజ్రం నాగేశ్వరరావు, జి.మురళి తారక్, యం.రాంచంద్రు, మాచర్ల సుందర్, రాము, కె. శ్రీనివాస్, ఎస్ రాజు, కిరణ్, యాకూబ్ పాషా, వీరస్వామి, డాక్టర్ శ్రీనివాస్,కట్టయ్య, ఉమేష్, బి. సుందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జెడ్పీ సీఈవో రాంరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డి అన్నారు. పర్వతగిరి మండలంలోని నారాయణపురం గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డ్రై డే-డ్రై డే నిర్వహణను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ వుంచకూడదని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ హారతి,పీ డిఎంఓ రమాదేవి, ఈసి రాజు, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త, వీవోఏ, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఈ నెల 29న కవితా పోటీలు

పోస్టు ద్వారా పంపించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 29వ తేదీన (తెలుగు భాష దినోత్సవం) గిడుగు రామ్మూర్తిపంతులు జయంతి సందర్భంగా మండలస్థాయి కవిత పోటీలను నిర్వహిస్తున్నామని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య తెలిపారు. విద్యార్థులు ఏ ఫోర్ సైజు పేపర్లో రాసిన కవితలను ఈ నెల 31వ తేదీ లోపు గ్రామం, పోస్టు, రంగాపురం, మండలం నల్లబెల్లి, జిల్లా వరంగల్, ఇంటి నెంబర్ 1-83 చిరునామాకు పంపించాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులతో పాటు మెమొంటోలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించనున్నట్టు పేర్కొన్నారు.

రాజీవ్, ఇందిరాగాంధీ విగ్రహాలపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబంపై కేటీఆర్ అర్హత లేని మాటలు మాట్లాడటం తగదనికాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి విమర్శించారు. అమరవీరుల విగ్రహాలపై సంస్కారం లేకుండా మాట్లాడడం కేటీఆర్‌కు మంచిది కాదని,శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్ గాంధీ పేరు తొలగిస్తామని, రాష్ట్రంలో ఇందిరాగాంధీ విగ్రహాలు ఎక్కువ ఉన్నాయని, మరో నాలుగు సంవత్సరాల్లో మేము అధికారంలోకి రాగానే వాటిని తొలగించే ప్రయత్నం చేస్తామని అహంకారంగా మాట్లాడిన కేటీఆర్ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

25న బీసీ న్యాయవాదుల సదస్సు

నవతెలంగాణ-ములుగు

బీసీల హక్కుల కోసం బీసీ న్యాయవాదులు అనే సిద్ధాంతంతో ఈ నెల 25న హైదరాబాద్ మాసాబ్ టాంక్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియంలో జరిగే న్యాయవాదుల సదస్సుకు న్యాయవాదులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రం ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్‌కుమార్ అధ్యక్షతన ములుగు కోర్టులో శుక్రవారం ఆయన సదస్సు వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. బిసి సమాజానికున్న ప్రధాన సమస్యలైన కుల జనగణన, దామాషా ప్రకారం సకల సామాజిక రంగాల్లో వాటా, మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా, జుడీషరీ లో వాటా అనే అంశాలపై ప్రముఖులైన వకులాభరణం కష్ణమోహన్, ప్రొఫెసర్ సింహాద్రి, కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, పూనే సీనియర్ న్యాయవాది వాసంతి నల్వాడ, మధ్యప్రదేశ్ కు చెందిన వినాయక్ ప్రసాద్ షా లు ఈ సదస్సులో పాల్గొని విలువైన సందేశాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో బార్ ప్రదాన కార్యదర్శి సునీల్ కుమార్, న్యాయవాదులు రంగోజు భిక్షపతి, కావ్య, అర్చన, అక్షర, స్వామీదాస్, మనసూద్, నర్సిరెడ్డి, రవిప్రసాద్, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-నల్లబెల్లి

పశ్చిమ బెంగాల్లో జరిగిన జూనియర్ డాక్టర్ మౌనిత హత్యను నిరసిస్తూ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు నిదర్శనం అని న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. జూనియర్ డాక్టర్ మౌనిత హత్యను నిరసిస్తూ సిపిఐ, డెమోక్రసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఇట్లాబోయిన రవి, ఎల్లబోయిన ఐలన్న, సల్పల రమేష్, పొన్నం మహేష్, రాజు, కొమరయ్య, అంజిబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన మట్ట మల్లయ్య మతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు కొండ వెంకటేశ్వర్లు, నూనె ఏకాంతం, మట్ట కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వైనాల స్వామి

నవతెలంగాణ-ములుగు

సిపిఎస్ విధానం నేటి ఉద్యోగుల పట్ల శాపంగా మారిందనీ టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు వైనాలస్వామి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేటి రాష్ట్ర ప్రభుత్వం కూడా సిపిఎస్ ను రద్దు చేస్తామని పలుమార్లు చెప్పడం జరిగిందనీ, కానీ నేటి వరకు రద్దు చేయలేదను సిపిఎస్ అంతం - మా పంతం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నిన పునరుద్ధరించాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ పత్తిపల్లి ఎంపీపీఎస్ పత్తిపల్లి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శివ ప్రసాద్, నరసింహస్వామి, రవి, సులోచన, శ్రీనివాస్ పాల్గొని నిరసన తెలిపారు.

ఇంటర్ ప్రవేశాల 31వరకు గడువు పెంపు

ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్

నవతెలంగాణ-ములుగు

ఇంటర్ ప్రవేశాల గడువు ఈనెల 31 వరకు పెంచినట్టు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ శుక్రవారం తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థనల మేరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువు ఈ నెల 31వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డ్ సంచాలకులు శతి ఓజా తెలిపిన విషయం తెలిసిందే. అలాగే 6 నుండి 10తరగతి వరకు మిగిలిన హాస్టల్ సీట్లు ఉన్నందున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని జవహర్ నగర్ ఆదర్శ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు.

'బక్కయ్య'కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కిసాన్ మెంబర్ సోంశెట్టి బక్కయ్య ఆరోగ్యం బాగాలేనందున జిల్లా కిసాన్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్‌నగర్ గ్రామంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి రామకష్ణారెడ్డి, నూనెటి, శ్యాం, సాధం, జయపాల్, గ్రామమాజీ సర్పంచ్-పసుల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ-నాగిడి రమణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్-సింగరవీణ, సమ్మయ్య ప్రచార కార్యకర్త-పత్తిపాక కుమార్, మాజీవార్డ్ మెంబర్-కొలిపాక సాంబయ్య పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-ములుగు

తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు-నాగవెల్లి సత్యనారాయణ కూతురు వివాహ మహోత్సవానికికాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్‌లు హాజరై నూతన వధువు-వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ, మానవహారం

నవతెలంగాణ-గోవిందరావుపేట



కోల్‌కత్తా నగరంలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్యకు పాల్పడ్డవారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం మండలంలోని పసర చౌరస్తాలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో కార్యకర్తలు మహిళలు కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి దోషులను శిక్షించడమే కాకుండా చనిపోయిన వైద్య విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు సూర్యనారాయణ యానాల పంజాల శ్రీనివాస్ ధర్మారెడ్డి మహిళా సంఘం నాయకురాలు మంచాల కవిత, కందుల రాజేశ్వరి, సువర్ణ, స్వరూప, సీత రాజేశ్వరి, నాయకులు అశోక్, సమ్మక్క, అమ్జద్, ఉదయ్, గణేష్, రామస్వామి, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పిట్టల అరుణ్, జీవన్, అరవింద్, రవి, నరసింహారావు, శ్రీనివాస్, రవి, ప్రభాకర్, హైమా, నాగేశ్వరమ్మ, లింగమ్మ కుమార్, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజతో కలిసి సందర్శించారు. ముందుగా మెడికల్ కళాశాలలో క్లాస్‌రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్‌లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్‌తో షిఫ్టుల వారిగా పనులు చేయించి, 10రోజుల్లో మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు వేగం పెంచి నిర్ణీత



కాలంలో నాణ్యతా ప్రమాణాలు లోపించకుండా డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ముగుస్తున్నందున వర్కర్లను పెంచి బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్, స్లెప్స్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మూడుసార్లు వాటర్ ఫ్యూరింగ్ చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిజిఎంఐడిసి. ఈ ఈ ప్రసాద్, డిఈ రాజశేఖర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 27,28న గవర్నర్ పర్యటన

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈనెల 27, 28 తేదీలలో జిల్లా పర్యటన నేపథ్యంలో పక్కడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ పి షభరిష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, లతో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 న ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన ప్రముఖ రచయితలు కళాకారులు వివిధ జాతీయ రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతలతో గవర్నర్ పరస్పరంగా చర్చిస్తారని, తదనంతరం జిల్లాలోని రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సును సందర్శించి రాత్రి బస చేసి, మరుసటి రోజు హనుమకొండ కు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు.సమావేశంలో ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, జెడ్పీ సీఈవో సంపత్ రావు, డిఎస్పీ రవీందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు తుపాకీ అప్పగింత

నవతెలంగాణ-వరంగల్

సీఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రాజేష్‌కుమార్‌కు తన తుపాకీని అప్పగించారని మట్టవాడ ఎస్‌హెచ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్‌హెచ్ ఓ తెలిపిన వివరాల ప్రకారం..ఉదయం అయ్యప్ప గుడి పైడిపల్లికి చెందిన వ్యక్తి ఆటో నడుపుకుంటూ వరంగల్ వైపుకు వెళుతుండగా అన్ లిమిటెడ్ ఎదురుగా ఉన్న రోడ్డుపై ఒక కార్బన్ ఆయుధం కనిపించినది, వెంటనే తన ఆటో ఆపి ఆ ఆయుధాన్నితీసుకొని వచ్చి మట్టేవాడ పోలీస్‌స్టేషన్‌లోని ఇంచార్జి ధర్మానాయక్ హెడ్ కానిస్టేబుల్‌కి అప్పగించారని పేర్కొన్నారు. అయితే సీపీఎఫ్ 58వ బెటాలియన్ నుంచి మణిపూర్‌కు వెళ్లే క్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజేష్ కుమార్‌కు చెందిన తుపాకీ సిల్లింగ్ ఊడిపోయి కిందపోయిందని, వెంటనే పోలీసుస్టేషన్‌కు వెళ్లి తుపాకీ తనదేనని పేర్కొన్నారు. దీంతో హెడ్‌కానిస్టేబల్ వివరాలను సేకరించి, తుపాకీని అతనికి



అప్పగించినట్టు ఎస్‌హెచ్ఓ తెలిపారు. కానిస్టేబుల్ వద్ద నుంచి రశీదును తీసుకుని స్టేషన్ డైరీలో నమోదు చేశామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు.

బైరు శాంతమ్మ మృతి సీపీఐకి తీరని లోటు

ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోల్లకల్ గ్రామానికి చెందిన సిపిఐ మండల నాయకులు బైరు తిరుపతి మాతమూర్తి సిపిఐ సీనియర్ నాయకురాలు బైరు శాంతమ్మ శుక్రవారం మృతి చెందగా సిపిఐ జిల్లా నాయకులు, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఆమె పార్థివ దేహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతమ్మ మతి సిపిఐ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.శాంతమ్మ సిపిఐ పార్టీకి అండగా నిలిచి ఎంతోమంది కడు నిరుపేదలకు సేవలందించి అండగా నిలిచారని వారి సేవలు కొనసాగించేందుకు ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్ధన చారి, సిపిఐ నెక్కొండ మండల నాయకులు కనుకుల దేవపాల, నీరటి రజిత, సిపిఐ నాయకులు మైదం యాకయ్య, చెలకలపెల్లి శ్రీను, రేణుక, ఎల్లమ్మ, దూలం రజిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రముఖ గైడెన్స్ అండ్ స్టూడెంట్ కౌన్సిలర్ బూర బిక్షపతి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ప్రముఖ స్టూడెంట్ కౌన్సిలర్, అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బూర బిక్షపతి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వర్ధన్నపేటలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి విద్యార్థులకు లక్ష్యం అంటే



ఏమిటి? ఆ లక్ష్యాన్ని చేరుకునే విధానం, ఎప్పుడు చదవాలి? ఎలా చదవాలి? ఎందుకు చదవాలి? అనే విషయాల పట్ల అవగాహన కల్పించారు. గత మార్చిలో జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షల్లో ఎంపీసీలో 470 మార్కులకు గాను 377 మార్కులు సాధించి కళాశాల ప్రథమ టాపర్‌గా నిలిచిన పి.రాంచరణ్‌తేజ, బైపీసీలో 440 మార్కులకుగాను 342 మార్కులను సాధించి ద్వితీయ టాపర్‌గా నిలిచిన ఎం.అర్చన, సి హెచ్. సాగర్, సీఈసీ ఎండీ హజీరా సుల్తానా, హెచ్ ఈసీలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతిని ప్రిన్సిపాల్, అధ్యాపక బందం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, అధ్యాపక బందం రాజేంద్రప్రసాద్, సువర్ణ వేణి, రాజకుమార్, శోభారాణి, స్వరూప, సమీనా, డా:వేణు మాధవి, అధ్యాపకేతర బందం రజిత, అనిల్ కుమార్, వనమాల, రమ, ఇద్దమ్మ పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా మామిడి మొక్కల పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ రేగూరి రవీందర్‌రెడ్డి-సంధ్యారాణి దంపతుల మనవరాలు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కుటుంబానికి ఒకటి చొప్పున 200 మామిడి మొక్కలను పంపిణీ చేశారు. వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జవహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ నాయక్, గోవిందరావుపేట ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్ చంద్రకాంత్ హాజరయ్యారు. చిన్నారితో పుట్టినరోజు



కేక్ కట్ చేయించి పాపాయికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా మచ్చాపూర్ గ్రామంలోని ప్రజలకు ఇంటికో మొక్క చొప్పున 200మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఆముదాల సదానందం, మోహన్‌రాథోడ్, పథ్వీరాజ్ ఉట్ల, మొండయ్య, గుమ్మడి ప్రసాద్, కర్ణకంటి నరసయ్య, అందాల కుమారస్వామి, కుమ్మరి కుంట్ల చిన్నస్వామి, లంకల రమేష్, పున్న అజయ్‌కుమార్, వంగరి ప్రభాకర్, గండి రమేష్, కష్ణ, సుమన్, రాజేందర్, గణేష్ పాల్గొన్నారు.

పదేండ్ల పాలన శూన్యం.. ఓర్వలేనితనంతో ఆగమాగం

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్రంలో 10 ఏండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుంటే ఓర్వలేనితనంతో బీఆర్ఎస్ లీడర్లు ఆగమనం అవుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ నేతలు రాజకీయ



మనుగడ కోసమే రైతు ధర్నా చేపట్టారని దుయ్యబట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. రైతులెవ్వరు బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు వినే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని నడిపి రైతుల కష్టాలను పట్టించుకోని నాయకులు నేడు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ క్రిష్ణమాచార్యులు, ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'సెయింట్ మేరీ'లో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుక

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సెయింట్ మేరీ స్కూల్లో శుక్రవారం ముందస్తు శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపిక, శ్రీకష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు. చిన్నారులు ఉట్టి కొట్టే దశ్యం చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సోమన్న మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల విశిష్టత, సంస్కతి సంప్రదాయాలను నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి పండుగ వెనుక ఒక చరిత్రత్మకమైన అంశం ఉంటుందని దాని విద్యార్థులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల మనోవికాసానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ మెంబర్స్ వెంకట్ రెడ్డి, రమేష్, రాజు - రవీనా, డైరెక్టర్ శింబుపాల్, ఉపాధ్యాయులు రమేష్ బాబు థామస్, సుజాత, చంద్రకళ, శైలజ, సరస్వతి, సుమలత, రాణి పాల్గొన్నారు.



కేరళ బాధితులకు వితరణ

నవతెలంగాణ-వెంకటాపురం

కేరళ వరద బాధితుల సహాయం కోసం అమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీర్ల కష్ణబాబు పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ద్వారా శుక్రవారం రూ.50,000 చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడంలో ఉన్న సంతప్తి, మరెందులో దొరకదని వయానాడు బాధితులకి సహాయం చేసిన కష్ణబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మ ఫౌండేషన్ గత ఐదు సంవత్సరాలుగా పేద ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ వారి మన్ననలను పొందుతున్న సంస్థకి ప్రత్యేకంగా కరోనా పాండమిక్‌లో తనతో పాటు పేద ప్రజలకు అనేక సేవలందించిన తీరు మరువలేనిదని అన్నారు.

మేడారంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని బొడ్రాయి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఓ అపరిచిత వ్యక్తి గత మూడు నెలలుగా మేడారంలో భిక్షాటన చేస్తూ జీవించేవాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం 9:30గంటలకి మేడారం బొడ్రా ఎదురుగా ఉన్న సీసీ రోడ్డు దగ్గర ఫిడ్స్ వచ్చి కింద పడిపోయినాడు. ఆదివాసి గిరిజన మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి అనే వ్యక్తి గ్రామస్తులకి, పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తాడ్వాయి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగానే అతను చనిపోయాడని వైద్యుడు తెలిపారు. మేడారం పంచాయతీ కార్యదర్శి కోర్నేబెల్లి సతీష్ ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మందకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెస్పీ నాయకులు

నవతెలంగాణ-ములుగు

అంబేద్కర్ రిజర్వేషన్లను తీసుకొస్తే, ఆరిజర్వేషన్లను అట్టడుగు కులాలకు పంచి చరిత్రకెక్కిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హదయాల్లో సజీవంగా నిలిపి, రాజ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి, విషాదాలే తప్ప విజయం తెలవని జాతికి ఘన విజయాన్ని అందించిన యోధుడనీ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ మాదిగ అన్నారు. శుక్రవారం హైదరాబాదులో మందకృష్ణ మాదిగ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏంఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగ, గోవిందరావుపేట మండల అధ్యక్షులు తోకల రాంబాబు మాదిగ పాల్గొన్నారు.

సంకేతిక కారణాల వల్లే రుణమాఫీలో జాప్యం

మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్

నవతెలంగాణ-వెంకటాపురం

కొన్ని సాంకేతిక పరమైన కారణాల వల్లే అర్హులైన రైతులకు రుణమాఫీలో కొంత జాప్యం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కొందరికి రేషన్ కార్డు లేకపోవడం, ఉన్న తప్పులు ఉండటం, బ్యాంకు ఖాతాలో, గుర్తింపు కార్డుల్లో కొన్ని తప్పుల కారణం వల్ల రుణమాఫీ లో జాప్యం జరుగుతోందని అన్నారు.ఈ తప్పుల సవరణకు మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించారు అన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన చంద్రయాన్3 నమూనా పలువురిని ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు శాస్త్రీయ విషయ పరిజ్ఞానంకు సంబంధించిన అంశాలపై ఉపన్యాస వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వీటితోపాటు పలు నమూనాలను రంగవల్లిక పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేనక అందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దాసరి సుధాకర్‌కు పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు దాసరి సుధాకర్ అనారోగ్యం బారిన పడి హన్మకొండ రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెండెం శ్రీకాంత్ మాట్లాడుతూ సుధాకర్ త్వరలోనే కోలుకొని గతంలో మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటారని అన్నారు.సుధాకర్‌ను పరామర్శించిన వారిలో ములుగు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు జంపాల ప్రభాకర్ ములుగు జిల్లా ఫిషర్స్ వైస్ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న ములుగు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వరరావు లు ఉన్నారు.

ఘనంగా బోనాలు పండుగ శివసత్తులు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో శ్రావణ శుక్రవారం రోజున శివసత్తులు భారీ స్థాయిలో బోనం ఎత్తుకొని అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం రోజున జక్కుల భవాని ఇంటి వద్ద ప్రత్యేక భోనాల పండుగ చేశారు. ఉదయం నుండి ఉపవాస దీక్ష చేస్తూ బోనాల పండుగ జరిపారు. శ్రావన మాస బోనాలకు బొట్టుపెట్టి ఆలంకరించారు. రివర్స్ కాలనీ నుండి ములుగు పురవీధుల గుండా బోనంతో నత్యాలు చేస్తూ పోషమ్మ తల్లి గుడికి బైలేల్లారు. కార్యక్రమంలో జక్కుల భవాని శివశక్తి బోనం, శివసత్తులు ఎనగందుల మొగిలి, కక్కు కల్పన, బాబు నర్సయ్య, గోక్లేన యాకమ్మ, చంద్రగిరి గాయత్రి, స్వాతి, మహి, రియా, రజిత, యాకమ్మ సరిత, లలిత పాల్గొన్నారు.

'భరత్'కు సీతక్క జన్మదిన శభాకాంక్షలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రానికి చెందిన జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్గీయ నల్లెళ్ల కుమారస్వామి కుమారుడు నల్లెల్ల భరత్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మంత్రి సీతక్క వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భానోత్ రవిచందర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మాజీ ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల నాయకులు జన్మదిన శభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై సంబరాలు

నవతెలంగాణ కాశిబుగ్గ

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం ఎంజీఎం హాస్పిటల్ మాదిగ సిబ్బంది 16వ డివిజన్ కీర్తినగర్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఈర్ల కుమార్‌మాదిగను కీర్తినగర్‌లోని ఆయన స్వగహంలో కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్ మాదిగ సిబ్బంది మంద సంజీవ్, చుక్క మహేందర్, పోగుల కోమల, రజిత, లత, నమిండ్ల కవిత, కల్పన, కవిత, మహేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



వృద్ధురాలికి వినికిడి మెషిన్ అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

పంచాయతీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సహకారంతో కాంగ్రెస్ పార్టీ గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండగాని ఐలమ్మ వినికిడి మిషన్‌ను అందజేశారు. ఆమె వినికిడి లోపంతో ఇబ్బందులను ఎదుర్కొనడం గమనించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడి తెలుపగా సీతక్క సహకారంతో ఆమెకు వినికిడి మెషిన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపదొచ్చినా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అందని వైద్యం

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

నవతెలంగాణ-మహాదేవపూర్

సామాజిక ఆసుపత్రిలో గరీబోళ్లకు వైద్యం అందని ద్రాక్షలా మారుతోందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో వైద్యుల కొరతతో పాటు సూపరింటెండెంట్ నిర్లక్ష్యంతో ఇక్కడ వైద్యం గరీబోళ్లకు అందడం లేదని ఆరోపించారు. వైద్యం చేయాల్సిన సిబ్బంది రోగులపై అసహనం వ్యక్తం చేస్తూ వారినే బెదిరించే స్థాయి వచ్చిందన్నారు. చిన్నపాటి జ్వరం వచ్చిన కూడా భూపాలపల్లికి గాని, వరంగల్ కు రిఫర్ చేయడం పరి పాటి అయిందని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాల్సిన డాక్టర్లు నిర్లక్షం వహిస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో ఉన్నతాధికారులు స్పందించి చిన్న పిల్లల స్పెషలిస్టును మహిళలకు గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్‌ను, సంబంధిత స్పెషలిస్టను నియమించాలని కోరారు. వైద్యం పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్రీడా పరికరాలు కరువు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్,ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. కానీ ఆయా పాఠశాలల్లో వారికి సరిపడా క్రీడా పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.



జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో 27 ప్రాథమిక, 5 జిల్లా పరిషత్, ఒక కస్తూరిబ్బా, ఒక ఆశ్రమ,ఒక మోడల్ పాఠశాలలు ఉండగా ఇందులో సుమారు 1,865 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో క్రీడా మైదానాలు ఉన్నప్పటికీ వాటికి సంబంధించి ఖోఖో పోల్స్, వాలీబాల్ పోల్స్, నెట్, బ్యాట్మెంట్స్, తదితర క్రీడా పరికరాలు లేక విద్యార్థులు క్రీడలకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటూ వివిధ క్రీడల్లో మండలస్థాయి నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. పాఠశాలలో వారికి క్రీడా పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా విద్యార్థులు క్రీడలకు దూరం కావద్దనే ఉద్దేశంతో కొంతమంది పీఈటీలు విద్యార్థులనే పోల్సా చివరిలో నిలబెట్టి ఖోఖో వంటి క్రీడలు ఆడిస్తున్నారు. గత మూడేళ్లుగా మండలంలోని పాఠశాలలకు క్రీడా పరికరాల సరఫరా నిలిచిపోయింది. ఆశ్రమ పాఠశాలలకు సరిపడా క్రీడా పరికరాలు పంపిణీ చేసి విద్యార్థులు మరింతగా క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు కోసం అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కానీ ఇప్పటికీ ఆ ప్రతిపాదనలకు ఎలాంటి అతిగతీ లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి క్రీడా పాఠశాల ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

'పెట్టుబడి సాయం' కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావడంతో కౌలు రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. కౌలు రైతులకు సైతం ఎకరానికి పెట్టుబడి సాయం కింద రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో హామీ ఇచ్చిం ద్ది. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుండడంతో హామీ నెరవేరుతుందనే ఆశలో కౌలు రైతులు ఉన్నారు.

కౌలు రైతుల గుర్తింపులో స్పష్టత కరువు



జయశంకర్-భూపాలపల్లి జిల్లా లోని 12 మండలాల్లో సుమారు 35వేలమంది కౌలు రైతులు ఉన్నట్లు 2016లో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో తేలింది. మల్హర్‌రావు మండలంలో 1500మంది కౌలు రైతులు ఉన్నారు. అరెకరం భూమి ఉన్న రైతులు ఏటా తమకున్న కొద్దిపాటి భూమితో పాటు ఇతరుల పొలాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. పత్తి, మిర్చి తోటలకు ఎకరాకు కౌలు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు చెల్లిస్తున్నారు. వరి పొలాలకు రూ.12వేల వరకు చెల్లిస్తున్నారు. పంట చేతికొచ్చినా, రాకపోయినా కౌలు మాత్రం చెల్లించాల్సి వస్తోంది. సాగుకు కావాల్సిన. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు రోజురోజు పెరిగిపోతున్నాయి. దీంతో చిన్న సన్నకారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసాలో భాగంగా కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తే తమకు ఎంతో ఆధారంగా ఉంటుందని అంటున్నారు.

ఎలా గుర్తించాలో స్పష్టత కరువు

ఇప్పటికే వానాకాలం సాగు షురూ చేసి నెలదాటింది. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద పట్టాదారులకు సంబంధించిన వివరాలే ఉన్నాయి. కౌలు రైతుల వివరాలు లేవు. అసలు వీరిని ఎలా గుర్తించాలనే దానిపై స్పష్టత లేదు. కౌలు రైతులతో పాటు సన్న, చిన్నకారు రైతులు కలిపి సుమారు 35 వేలకు పైగా ఉన్నారు. వీరు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం వస్తుందని ఆశిస్తున్నారు. జిల్లాలో ఏటా 1,16,187 మంది రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.117.90 కోట్లు అందుతున్నాయి. కౌలు రైతులకు కూడా ఈ సాయం ఆందిస్తే సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

రైతు భరోసా అందించాలి : సమ్మయ్య, కౌలు రైతు

నాకున్న రెండెకరాలతో పాటు మరో రెండెకరాలు కౌలు తీసుకుని సాగుచేస్తున్న. ఓ ఏడాది పంటలు సక్కగా పండితే లాభం.. లేదంటే నష్టం వస్తుంది. నాకు వేరే పని తెలువదు. లాభం వచ్చినా, నష్టం వచ్చినా ఎవుసం చేసుడే తెలుసు. ప్రభుత్వం పట్టాదారు రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తే కొంత మేర ఆర్థిక భారం తగ్గుతుంది.

బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలి : బాపు యాదవ్, రైతు సంఘం నాయకుడు

ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హమీ ప్రకారం పట్టాదారులకు అందజేసే సమయంలోనే కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం అందిం చాలి. రైతు భరోసా అందిస్తే కౌలు రైతులకు ఉప యోగంగా ఉంటుంది. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు బీమా సౌకర్యం కల్పించాలి.

బంగ్లాదేశ్‌లో హిందువులపై ముస్లింల దాడుల్ని అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

హిందూ ఐక్యవేదిక కమిటీ సభ్యులు శ్యామ్ లాల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బంగ్లాదేశ్ లో హిందువులపై ముస్లింల దాడులకు నిరసనగా భూపాలపల్లి లో బంద్ విజయవంతం. బంగ్లాదేశ్ లో హిందువులపై ముస్లింల దాడులను అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అని హిందూ ఐక్యవేదిక కమిటీ సభ్యుడు శ్యామ్ లాల్ అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై ముస్లింల దాడులకు నిరసనగా



శుక్రవారం జిల్లా కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణ బంధు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగింది. వ్యాపార వాణిజ్య సముదాయాలు బందు పాటించాయి. వెంటనే బంగ్లాదేశ్‌లో హిందువులపై ముస్లింల దాడులను ఆపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించిన వ్యాపార వర్గాలకు, చిరు వ్యాపారులకు, బ్యాంకు అధికారులకు హిందూ ఐక్యవేదిక నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

బిజినెస్

హ్యుందాయ్ నుంచి అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్

న్యూఢిల్లీ : హ్యుందాయ్ మోటార్ ఇండియా అల్కజార్‌లో సరికొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను సెప్టెంబర్ 9న విడుదల చేయనున్నట్టు తెలిపింది. 1.5 టర్బో జీడీఐ పెట్రోల్, 1.5 యూ2 సీఆర్‌డీఐ డీజిల్ ఇంజిన్ వేరియంట్లలో అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ లభించనుందని తెలిపింది. ఈ ఇంజిన్ గరిష్టంగా 158 బిహెచ్‌పీ విద్యుత్, 253 ఎన్‌ఎం టార్క్ వెలువరిస్తుందని పేర్కొంది. ఈ వాహనానికి ముందస్తు బుకింగ్‌లను స్వీకరిస్తున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. రూ.25,000 చెల్లించి కొనుగోలుదార్లు కొత్త అల్కజార్‌ను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

తప్పు పట్టకుండా ఉక్కుకు లోహపు పూత

మార్కెట్‌లోకి ఏఎం, ఎన్ఎస్ ఆప్టిగల్



హైదరాబాద్ : ప్రముఖ ఉక్కు తయారీదారులైన ఆర్సెలార్ మిట్టల్ (ఎఎం), నిప్పన్ స్టీల్ (ఎఎస్) సంస్థలు సంయుక్తగా కలర్ కోటెడ్ స్టీల్ బ్రాండ్ 'ఆప్టిగల్'ను ఆవిష్కరించాయి. జింక్, అల్యూమినియం, మెగ్నీషియం లోహ పూతతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొన్నాయి. ఈ హై-ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ 'ఆప్టిగల్' - ఆర్సెలర్ మిట్టల్ యూరోప్ పేటెంట్ బ్రాండ్ అని తెలిపాయి. దేశంలో తొలిసారి ఎఎం, ఎన్ఎస్ ఇండియా ద్వారా పంపిణీ చేయబోతున్నట్లు ఆ సంస్థ సీఈఓ దిలీప్ ఊమెన్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియా నినాదానికి అనుగుణంగా దీనిని తీర్చిదిద్దామన్నారు.

హైదరాబాద్ కనెక్ట్ నిర్వహించిన పేఓనీర్

హైదరాబాద్ : ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీ పేఓనీర్ తన ఐదో పేఓనీర్ వీఐపీ కనెక్ట్‌ను హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించింది. ప్రపంచంలోని చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు (ఎస్‌ఎంబిలు) లావాదేవీలు నడపడానికి, వ్యాపారం చేయడానికి, అంతర్జాతీయంగా ఎదిగేందుకు తాము మద్దతునిస్తున్నట్లు పేఓనీర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సిసోడియా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది తమ నెట్‌వర్క్ పెంచుకుని, ఇన్‌సైట్లు పొంది, తమ వ్యాపారాలను అంతర్జాతీయంగా విస్తరించేందుకు వ్యూహాలు నేర్చుకున్నారన్నారు. గ్లోబల్ స్టార్టప్‌ల్లో హైదరాబాద్ 19వ స్థానంలో నిలిచిందన్నారు.

జీఆర్‌ఎం ఓవర్సీస్‌కు సల్మాన్ ప్రచారం



న్యూఢిల్లీ : ఎఫ్‌ఎంసీజీ కంపెనీ జీఆర్‌ఎం ఓవర్సీస్ లిమిటెడ్ తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను నియమించుకున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. తమ సంస్థ 10ఎక్స్ బాస్మతి రైస్, 10ఎక్స్ వీట్ ఫ్లోర్ (అట్టా)కు సల్మాన్ ప్రచారం కల్పించనున్నారని జీఆర్‌ఎం ఓవర్సీస్ ఎండీ అతుల్ గార్గ్ తెలిపారు. సల్మాన్‌తో ప్రచారం దేశంలోని అన్ని ప్రాంతాల వరకు, మధ్యప్రాచ్యం వంటి కీలక ఎగుమతి మార్కెట్‌లను మరింత అందిపుచ్చుకోవడానికి వీలుందన్నారు.

గ్రేసియాతో పటిష్టంగా మిరప మొలకలు

గోద్రెజ్ ఆగ్రోవెట్ వెల్లడి

నవతెలంగాణ : గ్రేసియాతో శుద్ధి చేసిన మిరప మొలకలు పటిష్టంగా, ఆరోగ్యంగా ఉంటాయని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్‌కె తెలిపారు. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు పొలాల్లో మెరుగైన నాట్ల కోసం తెగులు లేని నారును పొందవచ్చన్నారు. దేశం మొత్తం సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో 42శాతంగా ఉన్న మిరప పంటలు రైతుల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గ్రేసియా తెగుళ్ళ, పర్యావరణ ఒత్తిళ్లకు మరింత నిరోధకతను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన నారును అందిస్తుందన్నారు.

జడ్చర్లలో పిడిలైట్ రాఫ్ కొత్త తయారీ కేంద్రం

నవతెలంగాణ : పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపింది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్నాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుందని పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియం ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సామ్‌సంగ్ నుంచి పది ఏఐ శ్రేణి వాషింగ్ మెషీన్‌లు

గుర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఏఐ ఆధారిత 10 రకాల వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్-లోడ్ ఎఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అద్భుతమైన మేడ్ ఇన్ ఇండియా శ్రేణి దేశీయ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని ఆ సంస్థ పేర్కొంది.

క్లారిటీ సిరీస్ ను లాంచ్ చేసిన బౌల్ట్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో నెంబర్ వన్ రేటెడ్ ఆడియో బ్రాండ్ గా గుర్తింపు తెచ్చుకున్న కంపెనీ బౌల్ట్, ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించిన బౌల్ట్... ఆడియ టెక్నాలజీలో అందరికంటే ముందంజలో ఉంది. దీంతో ఇప్పుడు మరోసారి తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సిద్ధమైన బౌల్ట్.... తాజాగా టైలర్ మేడ్ టీడబ్ల్యూఎస్ క్లారిటీ 1 మరియు 3 ని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్ ద్వారా డిజైన్ మరియు ఆడియో టెక్నాలజీలో సరికొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేయాలని భావిస్తోంది.

68వ సంవత్సరాల అనుభవాన్ని ప్రదర్శిస్తున్న డ్యూరోప్లై

నవతెలంగాణ-హైదరాబాద్ : డ్యూరోప్లై, ప్రముఖ ప్లైవుడ్ ప్లేయర్‌లలో అత్యంత గొప్ప వారసత్వం గలది, రాబోయే మేట్ సియ 2024లో తన అద్భుతమైన 68వ సంవత్సరం వారసత్వాన్ని అందిస్తూ అందమైన ఇంటి ఇంటీరియర్‌లను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. డ్యూరోప్లై దాని అగ్రశ్రేణి ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు బ్లాక్‌బోర్డ్‌ల శ్రేణితో కస్టమర్-కేంద్రీకృతఆవిష్కరణకు సంబంధించిన గొప్ప వారసత్వాన్ని ప్రదర్శిస్తోంది. మేట్ సియ అనేది భారతదేశపు అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన, ఆగస్ట్ 22-25, 2024న యశోభూమి ద్వారక, న్యూఢిల్లీలో జరుగుతుంది, బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమలోని సంస్థలన్నింటినీ ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది. అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన డ్యూరోప్లై, ప్రదర్శనలో ప్రసిద్ధి చెందిన, గౌరవప్రదమైన అత్యంత ప్రజాదరణ గల సంస్థగా ఎదిగింది, టాప్ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, బిల్డర్లు ఛానెల్ భాగస్వాములు దీన్ని సందర్శిస్తారు.

ఆపరేషన్ హైడ్రా

- దూకుడుగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు
- వణికిపోతున్న రియల్టర్లు, అక్రమార్కులు
- చిన్న, మధ్యతరగతిపైనా కొరడా !
- సత్ఫలితాలిచ్చేనా ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైడ్రా...హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్..రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ. ప్రభుత్వ చెరువులు, నాళాలు, రోడ్లు, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం రంగంలోకి తీసుకొచ్చిన వ్యవస్థ. దీనికి సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా సర్కారు నియమించింది. అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం చట్టం రూపంలో బయటకొచ్చిన ఈ హైడ్రా ఇప్పుడు హైదరాబాద్ రాజధానితోపాటు హెచ్‌ఎండీఏ పరిధిలోనూ సంచలనాలను సృష్టిస్తున్నది. ఏండ్లుగా అక్రమార్కులు, కబ్జాదారుల చెరలో చిక్కుకున్న చెరువులు, నాళాలు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంగా హైడ్రా అడుగులేస్తున్నది. వీరు, వారు కాదు ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కొరడా తప్పదని ఆ సంస్థ చర్యలే స్పష్టం చేస్తున్నాయి. వచ్చిరాగానే దూకుడును ప్రదర్శిస్తున్నది. చిన్న , పెద్దా అని లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటున్నది. చెరువులు, నాళాలను ఆక్రమించినా, బఫర్ జోన్‌ను అతిక్రమించి భవనాలు కట్టినా హైడ్రా నుంచి తప్పించుకోలేరని కమిషనర్ రంగనాథ్ అంటున్నారు. ఆయన గ్రేటర్ హైదరాబాద్, హెచ్‌ఎండీఏ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రియల్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా, రానురాను తన విశ్వరూపాన్ని ప్రదర్శించే అవకాశం లేకపోలేదని సమాచారం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, రెవెన్యూ, పోలీసు అధికారుల సమన్వయంతో హైడ్రా పనిచేస్తున్నది. ఇప్పటికే గండిపేట, మణికొండ, అమీన్‌పూర్, ఉప్పల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, శాస్త్రిపురం, గురు బ్రహ్మనగర్, మదీనగూడ, గాజులరామారం తదితర ప్రాంతాల్లో హైడ్రా కొరడా ఝులిపించింది. అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రత్యేకమైన భారీ యంత్రాలతో నేలమట్టం చేస్తున్నది. ఎఫ్‌టీఎల్ పరిధి దాటి చెరువుల్లో చేసిన నిర్మాణాలను కుప్పకూలుస్తున్నది. ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులను సైతం లెక్కచేయకుండా చట్టమే పరమావధిగా ముందుకు నడుస్తున్నది. అడ్డుతగిలిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మహ్మద్ మెహబిన్‌పై కేసులు పెట్టింది. తద్వారా అక్రమార్కులను వదిలేది లేదని స్పష్టం చేసింది.



శివారుల్లో..

రాజధాని శివారు ప్రాంతాల్లో గత 10 నుంచి 15 సంవత్సరాలుగా ఫాంహౌజ్ సంస్కృతి భారీగా పెరిగింది. వీటి నిర్మాణం కోసం పక్కనున్న సర్కారు భూమి, లేదా అసైన్డ్ భూములను తమలో కలిపేసుకున్న పలుకుబడి కలిగిన ఎంతో మంది పెద్దలు ఉన్నారు. అంతెందుకు శివారుల్లోని ప్రతి ఇంజినీరింగ్ కాలేజీలో అసైన్డ్ భూములను నిబంధనలకు విరుద్ధంగా కొనేసుకోవడం, ఎస్సీ, ఎస్టీలను బెదిరించడం, కొంత మొత్తం చెల్లించి కలిపేసుకోవడం జరిగాయి. ఇందులో పెద్దపెద్ద నేతల ప్రమేయం ఉందనేది కాదనలేని సత్యం. వీటిపై హైడ్రా ఏం చేస్తుందనేది వేచి చూడాల్సిందే.

జన్వాడ..

ఒకవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు జన్వాడలో మార్గదర్శకాలకు విరుద్ధంగా ఫాంహౌజ్ ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండించారు. తాను లీజుకు తీసుకున్నానని చెప్పారు. అయితే కేటీఆర్ భార్య శైలిమ పేరుతో ఆ ఫాంహౌజ్ ఉందనే ధృవపత్రాలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. మరోవైపు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీద విమర్శలు వచ్చాయి. దానికి ఆయన స్పందిస్తూ తన ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించలేదన్నారు .అది నా ఇల్లు కాదనీ, తన కుమారుడిదనీ, అయినా నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు కూల్చేయవచ్చని స్పష్టం చేశారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరుతో ఎమ్మెల్యే దానం నాగేందర్ అసహనానికి గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని చెబుతున్నారు. వీరే కాకుండా అంతర్గతంగా హైడ్రా కూల్చివేతల విషయంలో సీఎం రేవంత్‌ను కలిసేందుకు సెలబ్రిటీలు, బడా పారిశ్రామిక వేత్తలు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. సీఎం అపాయింట్‌మెంట్ కోసం ప్రతిరోజూ ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. కాగా హైడ్రా విషయంలో తామేమీ చేయలేమనే సంకేతాలను సీఎం పేషీ పంపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రత్యేక వ్యవస్థ

హైడ్రాను ప్రత్యేక వ్యవస్థగా తీర్చిదిద్దే ఆలోచనతోనే సర్కారు చట్టం చేసింది. 2500 చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పనిచేస్తున్నది. 3500 మంది సిబ్బందిని సర్కారు కేటాయించింది. 72 ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. భారీ యంత్రాలను హైడ్రాకు సమకూర్చింది. 259 మంది అధికారులు బాధ్యతల్లో ఉన్నారు. త్వరలో హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజధానితోపాటు చుట్టుతా దాదాపు 1728 చెరువులు ఉండాలి. ఇందులో 1000 చెరువులు మాయమయ్యాయి. కేవలం 700 చెరువులు మిగిలాయి. వీటిపై హైడ్రా ప్రత్యేక దృష్టిని సారించింది. నాళాలు, చెరువుల ఆక్రమణకు సంబంధించి సుప్రంకోర్టు తీర్పులు సైతం ఉన్న సంగతి తెలిసిందే. పరిపాలనా సంస్కరణలో భాగంగా రేవంత్ సర్కారు హైడ్రాను ఉనికిలోకి తెచ్చింది.

ఇబ్బందుల్లో పేద, మధ్యతరగతి

హైడ్రా లక్ష్యం సరైనదే అయినా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర రాజధానితోపాటు శివారు ప్రాంతాల్లో ఉపాధి, ఇతర అవసరాల కోసం నగరానికి వలస వచ్చిన పేదలు, మధ్యతరగతి ప్రజలు భారీగానే ఉన్నారు. అక్కడక్కడా ఇండ్లు కట్టుకుని పనిచేసుకుంటూ బతుకు తున్నారు. ప్రస్తుతం హైడ్రా దూకుడు మూలంగా చిన్న, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతున్నది. వీరి పట్ల కఠినంగా వ్యవహరించొద్దని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు పద్మనాభయ్య సర్కారుకు విజ్ఞప్తి చేశారు. చట్టం మంచిదేననీ, అక్రమంగా వ్యవహరించిన బడా బిల్డర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పట్ల కొరడా వేయాల్సిందేనని అంటున్నారు. చెరువులు, నాళాలు, రోడ్లను ఆక్రమించిన వారిని వదలకూడదని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుండా గతంలో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అనుమతులిచ్చిన ఇండ్లనూ కూల్చివేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై సర్కారు అప్రమత్తంగా ఉండాలనే డిమాండ్ ముందుకు వస్తున్నది.

'ఫార్మా'లో మరో ప్రమాదం

విశాఖ కలెక్టరేట్ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగి 48 గంటల గడవక ముందే ఇదే జిల్లాలోని పరవాడ మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో మరో ప్రమాదం గురువారం అర్థరాత్రి దాటిన తరువాత చోటుచేసుకుంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు, విజయనగరం జిల్లాకు చెందిన ఒకరు తీవ్ర ఉన్నాయి. వారిని విశాఖలోని ఇండస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలోని బి-బ్లాక్ ఒకటో ఫ్లోర్‌లో ఆరు కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రియాక్టర్ ఉంది. దీనిలోకి కెమికల్ నింపి ఛార్జింగ్ చేస్తున్నప్పుడు మ్యాన్‌హోల్ నుంచి కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించాయి. ఆ సమయంలో సి-షిఫ్టు డ్యూటీలో ఉన్న షిఫ్టు ఇన్‌ఛార్జి విజయనగరానికి చెందిన కొవ్వాడ సూర్యనారాయణ, జార్ఖండ్‌కు చెందిన హెల్పర్లు రొయా అంగారియా, వైబన్ కొరా, లాలొసింగ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కోరాకు 90 శాతం గాయాలవ్వడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరంతా విశాఖలోని ఇండస్ ఆస్పతిలో చికిత్స పొందుతున్నారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో ఫార్మా కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ కంపెనీ ఎటువంటి భద్రతా చర్యలూ కార్మికులకు కల్పించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. పరవాడ సిఐ బాలసూర్యారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి దీపిక, పెందుర్తి ఎమ్మెల్యే పంచర్ల రమేష్ బాబు పరిశీలించారు.


ఇండస్ ఆస్పత్రిలో క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న హోం మంత్రి అనిత

బాధితులకు మెరుగైన చికిత్స : హోం మంత్రి అనిత

ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులతో, అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

సమగ్ర విచారణ జరపాలి : సీపీఐ(ఎం), సీఐటీయూ

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి.శ్రీనివాస రావులతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. లోకనాథం మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో రెండు ఘటనలు జరిగాయంటే కంపెనీల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయో అర్థమవుతోందని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

అమెరికా అధ్యక్ష నామినేషన్‌ను ఆమోదించిన కమలాహారిస్

వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమోక్రటిక్ పార్టీ 2024 అధ్యక్ష నామినేషన్‌ను అధికారికంగా ఆమోదించారు. వయోభారంతో వచ్చిన సమస్యల కారణంగా సతమతమవుతున్న ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ సొంత పార్టీ నుంచి వ్యతిరేకత రావడంతో పోటీ నుంచి తప్పుకుని, కమలా హారిస్‌ను తన వారసురాలిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కమలా హారిస్ గెలుపొందితే.. అమెరికా అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ కానున్నారు.



చికాగోలో సోమవారం నుండి ప్రారంభమైన డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్ గురువారంతో ముగిసింది. పార్టీ ప్రతినిధులు, అధికారుల హర్షధ్వానాల మధ్య .. పార్టీ, లింగం, జాతితో సంబంధం లేకుండా ప్రతి అమెరికన్ తరపున అమెరికా అధ్యక్షురాలిగా మీ నామినేషన్‌ను తాను ఆమోదిస్తున్నానని అన్నారు. అమెరికన్లందరినీ ఏకం చేస్తానని, అమెరికా భవిష్యత్తు కోసం పోరాడతానని ప్రతిజ్ఞ చేశారు.

ఈ ఎన్నికలు.. మన దేశానికి గతంలోని ద్వేషం, విభజన యుద్ధాలను అధిగమించడానికి అమూల్యమైన, అనూహ్యమైన అవకాశాలను అందించాయని అన్నారు. ఏదైనా పార్టీ లేదా వర్గానికి చెందిన సభ్యులుగా కాకుండా అమెరికన్లుగా కొత్త మార్గాన్ని రూపొందించడానికి ఒక అవకాశమని హారిస్ అన్నారు.

తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. దేశాన్ని వెనక్కు తీసుకువెళ్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు.

కుర్స్క్ ప్రాంతంపై ఉక్రేనియన్ దాడి 'తప్పు'

నాటో సభ్యదేశం

రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ చొరబాటును హంగేరీ ఆమోదించదు. ఎందుకంటే బుడాపెస్ట్‌లోని ప్రభుత్వం "శాంతికి అనుకూలమైనది" అని హంగేరియన్ ప్రధాన మంత్రి కార్యాలయ అధిపతి గెర్గెలీ గులియాస్ చెప్పాడు. గురువారం మీడియాతో మాట్లాడున్న సందర్భంగా కొనసాగుతున్న ఉక్రేనియన్ దాడిపై హంగేరియన్ అధికారి గులియాస్ అలా వ్యాఖ్యానించాడు. "ఉక్రెయిన్ డిఫెండింగ్ మాత్రమే కాదు, దాడి కూడా చేస్తోంది. మేము కాల్పుల విరమణ, శాంతిని కోరుకుంటున్నాము" అని గులియాస్ అన్నాడు. మాస్కో, కీవ్‌ల మధ్య వివాదం దౌత్యపరమైన పరిష్కారానికి మార్గంలో ఎటువంటి అడ్డంకినైనా హంగేరీ అంగీకరించదని ఆయన చెప్పాడు.

కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రేనియన్ చొరబాటుపై గులియాస్ ప్రకటన యూరోపియన్ యూనియన్ మరియు నాటోలోని ఇతర అధికారుల వైఖరికి పూర్తి విరుద్ధంగా ఉంది. నాటో కూటమి అగ్ర దౌత్యవేత్త, జోసెప్ బోరెల్, అతను గత వారం ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి డిమిత్రి కులేబాతో సమావేశమైనప్పుడు "ఉక్రేనియన్ ప్రజల పోరాటానికి యూరోపియన్ యూనియన్ పూర్తి మద్దతును పునరుద్ఘాటించారు" అని చెప్పాడు. "ఉక్రెయిన్‌కు ఆత్మరక్షణ హక్కు ఉంది, వారు కుర్స్క్‌లో తమ ఆపరేషన్ చేయగలరని స్పష్టంగా ఉంది" అని ఫిన్నిష్ ప్రధాన మంత్రి పెట్టెరి ఓర్పో నొక్కిచెప్పాడు. అయితే ఎస్టోనియన్ ప్రధాన మంత్రి క్రిస్టెన్ మిచల్ దాడిలో పాల్గొన్న ఉక్రేనియన్ దళాలకు శుభాకాంక్షలు తెలిపాడు.

ఫిబ్రవరి 2022లో రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రతరం అయినప్పటి నుంచి హంగేరీ తటస్థ వైఖరిని అవలంబించింది. ఇది కీవ్‌కు మానవతా సహాయం అందించింది. కానీ ఆయుధాలను పంపడానికి నిరాకరించింది. ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను తన భూభాగం ద్వారా సైనిక సామాగ్రిని రవాణా చేయడానికి లేదా ఉక్రేనియన్ దళాలకు శిక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. వాషింగ్టన్, బ్రస్సెల్స్ నుంచి బలమైన ఒత్తిడి ఉన్నప్పటికీ విక్టర్ ఓర్బన్ ప్రభుత్వం యూరోపియన్ యూనియన్ ఆంక్షలను విమర్శించింది. అవి రష్యా కంటే కూటమిని ఎక్కువగా దెబ్బతీశాయని విక్టర్ ఓర్బన్ వాదించాడు. మాస్కో వివాదం అంతటా కీవ్‌తో సంభాషణకు సంసిద్ధతను పదేపదే వినిపించింది. అయితే, కుర్స్క్ ప్రాంతంలోకి చొరబాటు ప్రారంభించిన కొద్దిసేపటికే ఉక్రెయిన్‌తో చర్చల గురించి మాట్లాడలేమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నొక్కి చెప్పాడు.



ఆగస్టు 6న కుర్స్క్ ప్రాంతంలో చొరబాటు ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ ఇప్పటికే 4,700 మంది సైనికులను, 68 ట్యాంకులు, 53 సాయుధ సిబ్బంది క్యారియర్‌లతో సహా అనేక వందల యూనిట్ల సైనిక పరికరాలను కోల్పోయిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది.

ఈజిప్ట్ హమాస్-ఇజ్రాయిల్ కాల్పుల విరమణ చర్చల కొత్త రౌండ్‌ను నిర్వహిస్తోంది

రాయిటర్స్

గాజా కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చల కోసం ఈజిప్ట్ అమెరికా, ఇజ్రాయిల్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ గురువారం నివేదించింది. గాజాలో పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్‌ను నిర్మూలించేందుకు ఇజ్రాయిల్ అక్టోబర్ నుంచి పోరాడుతోంది. చర్చలు గురువారంనాడు ఈజిప్ట్ రాజధాని కైరోలో ప్రారంభమయ్యాయి. మే నుంచి ఇజ్రాయిల్ దళాలు ఆక్రమించిన గాజాతో ఈజిప్ట్ సరిహద్దు వెంబడి భద్రత కల్పించే ప్రణాళికలపై అధికారులు రాజీ కోరుతున్నారు. గాజా రెండు ఈజిప్టు భద్రతా వనరులను ఉదహరించింది. "తాకట్టు మార్పిడి ఒప్పందం కోసం చర్చలను కొనసాగించే లక్ష్యంతో ఇజ్రాయిల్ భద్రతా ప్రతినిధి బృందం కైరోకు చేరుకుంది" అని ఇజ్రాయిల్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ కాన్ కూడా నివేదించింది.

అక్టోబర్‌లో దక్షిణ ఇజ్రాయిల్‌లోకి హమాస్ ఆకస్మిక చొరబాటును ప్రారంభించిన తర్వాత శత్రుత్వాలు చెలరేగాయి. ఆ ఘర్షణలో దాదాపు 1,200 మంది ఇజ్రాయిలీ పౌరులు మరణించారు. హమాస్ మిలిటెంట్లు మరో 200 మందిని బందీలుగా పట్టుకున్నారు. పాలస్తీనా ఆరోగ్య అధికారులు ప్రకారం గాజాలో ఇజ్రాయిల్ సైన్యం క్రూరమైన ప్రతిస్పందన ఫలితంగా 40,000 మందికి పైగా పాలస్తీనా ప్రజలు మరణించారు. 92,000 మందికి పైగా గాయపడ్డారు. పోరాడుతున్న వర్గాలను ఒక సంధి ఒప్పందానికి తీసుకు రావడానికి, ఇజ్రాయిల్ బందీలు, పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి చర్చలలో ఈజిప్టు, యునైటెడ్ స్టేట్స్, ఖతార్‌లతో పాటు నెలల తరబడి మధ్యవర్తిగా పనిచేసింది.



గత వారం ఖతార్ రాజధాని దోహాలో చర్చలు ముగిసిన తర్వాత కొత్త రౌండ్ సమావేశాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. ఇక్కడ అమెరికా పది నెలల సంఘర్షణను ముగించడానికి "చివరి వంతెన ప్రతిపాదన" అని పిలిచింది. పశ్చిమ జెరూసలేంలో సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో గంటల తరబడి చర్చలు జరిపిన తర్వాత ఇజ్రాయిల్ నాయకుడు ఈ ప్రతిపాదనను ఆమోదించినట్టు విదేశాంగ కార్యదర్శి అంటోనీ బ్లింకెన్ ప్రకటించాడు. చర్చలకు హాజరుకాని హమాస్, "నెట్జారిమ్ జంక్షన్, రఫా క్రాసింగ్, ఫిలడెల్ఫీ కారిడార్ ఆక్రమణను కొనసాగించాలని అతని పట్టుదలతో సహా" నెతన్యాహు షరతులకు అనుగుణంగా ఉందని పేర్కొంటూ ప్రణాళికను తిరస్కరించింది.

ఈజిప్ట్, గాజాలను కలిపే ఫిలడెల్ఫీ కారిడార్ నుంచి ఇజ్రాయిల్ దళాలు ఉపసంహరించుకోవాలని కైరో, హమాస్ డిమాండ్ చేస్తున్నాయి. ఇజ్రాయిల్ ఉత్తర ఆఫ్రికా దేశం నుంచి ఆయుధాలను అక్రమంగా రవాణా చేయడానికి మిలిటెంట్ గ్రూప్ ఉపయోగిస్తుందని పేర్కొన్న కీలక మార్గం. ముట్టడి చేయబడిన పాలస్తీనియన్ గాజా ఎన్‌క్లేవ్‌లోకి మానవతా సహాయం అందించటానికి ఇది ఒక ప్రధాన ప్రవేశ స్థానం. స్మగ్లింగ్ మార్గాలను మూసివేసినట్టు ఈజిప్టు ప్రభుత్వం చెబుతోంది. అయితే నెతన్యాహు అక్కడ దళాలను కొనసాగించాలని పట్టుపడుతున్నాడు. శాంతి చర్చలలో పాల్గొన్న ఒక అనామక దౌత్యవేత్తను ఉదహరిస్తూ, మధ్యవర్తులు "నెతన్యాహుపై ఒత్తిడి తీసుకువస్తేనే ఒక ఒప్పందానికి రావటానికి కుదురుతుందని గురువారం ఆలస్యంగా కాన్ న్యూస్ పేర్కొంది.